## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:361 | మంగళవారం ఆగస్టు 04, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## జగన్ క్రెడిట్ అంటే నాలుగు కత్తులు..

### నాలుగు గొడ్డళ్లు: మంత్రి సంధ్యారాణి



- టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి.
- భోగాపురం విమానాశ్రయంపై వైకాపా నేతల వ్యాఖ్యలను తప్పుబట్టారు.
- ప్రభుత్వ పనుల క్రెడిట్‌ను జగన్ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.
- "జగన్‌కు క్రెడిట్ అంటే నాలుగు కత్తులు, నాలుగు గొడ్డళ్లు" అంటూ విమర్శించారు.

2లో

## టీజీఎస్ ఆర్టీసీలో 1,743 ఉద్యోగాల ఎంపిక ఫలితాలు విడుదల




2లో

# డేటా ఆధారిత పాలనకు ప్రాధాన్యం

## డేటా ఆధారిత నిర్ణయాలపై సమీక్ష

### అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం చంద్రబాబు



అన్ని శాఖల్లో డేటా ఆధారిత పాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆర్‌టీజీఎస్‌లో డేటా ఆధారిత నిర్ణయాలపై సీఎం చంద్రబాబు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. డేటా డ్రివెన్ మేకింగ్ డెసిషన్‌పై అధికారులకు సీఎం మార్గనిర్దేశర చేశారు. సీఎం సమీక్షకు ఏపీ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, ఐటీ, ఆర్‌టీజీఎస్, వ్యవసాయం, మున్సిపల్, సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ పనితీరుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆర్‌టీజీ ద్వారా పాలన మరింత సమర్థవంతంగా, సులభంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిర్ణయాలతో డేటా వినియోగాన్ని పెంచాలని ఆదేశించారు. ఆయా శాఖల వారీగా డేటా సమన్వయంపై అధికారులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఇకపోతే కేందప్రభుత్వం రాష్ట్రానికి సకాలంలో పన్నుల వాటా కేటాయిస్తుందని ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. కేంద్ర సహకారంతో ఏపీలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అదనపు పన్నుల వాటా కేటాయింపుపై ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన విడుదలయ్యే పన్నుల వాటాతో పాటు అదనంగా రూ.4,597 కోట్ల పన్నుల వాటా కేటాయించారని వెల్లడించారు. రాష్ట్ర పన్నుల వాటాను కేందప్రభుత్వం సకాలంలో కేటాయించడంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలం చేకూరుస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. అదనపు పన్నుల వాటా విడుదలతో ఏపీలో అభివృద్ధి కార్యక్రమాల అమలు మరింత వేగవంతం అవుతున్నాయని ఉద్ఘాటించారు. కేందప్రభుత్వం ఏపీ అభివృద్ధికి నిరంతరం అందిస్తున్న సహకారం రాష్ట్ర పురోగతికి ఎంతగానో దోహదపడుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## పంచాయతీ కార్మికుల మూకుమ్మడి సమ్మెబాట

### ప్రధాన సెంటర్లలో రహదారిపై పేరుకుపోయిన చెత్తాచెదారాలు



2లో

## సాగునీటి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులే లక్ష్యం



రాష్ట్ర సాగునీటి భవిష్యత్తుకు అత్యంత కీలకమైన నాలుగు ప్రధాన ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు సాధించే ప్రక్రియను ఇకపై కాలపరిమితితో కూడిన కార్యాచరణగా ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, సీతారామ సాగర్, డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులను అత్యున్నత ప్రాధాన్య జాబితాలో ఉంచి, సాధ్యమైనంతవరకు ఆరు నెలల్లో ప్రాజెక్టులవారీగా పర్యావరణ అనుమతులు సాధించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. పర్యావరణ అనుమతుల ప్రక్రియకు సంబంధించి సుప్రీంకోర్టు ఇటీవల వెలువరించిన తీర్పు న్యాయపరమైన స్పష్టతను కల్పించడంతోపాటు రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల అనుమతుల సాధనకు కొత్త అవకాశాల ద్వారాలను తెరిచిందని ఆయన పేర్కొన్నారు. పేజి 2లో ▶

- సుప్రీంకోర్టు తీర్పుతో న్యాయపరమైన స్పష్టత
- రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా సద్వినియోగం చేసుకోవాలి
- పాలమూరు-రంగారెడ్డి, సీతారామ సాగర్, డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులకు ప్రాధాన్యం
- సాధ్యమైనంతవరకు ఆరు నెలల్లో పక్రియ పూర్తిచేయాలని లక్ష్యం
- 60 రోజుల్లో ప్రధాన పరిపాలనా, దరఖాస్తుల పక్రియ పూర్తి
- గౌరవెల్లి పంప్‌హౌస్‌ను సర్వసన్నద్ధంగా ఉంచాలి
- అనుమతులు రాగానే సీతారామ సాగర్ పనులు పునఃప్రారంభించాలి
- తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు అంతర్రాష్ట్ర విభాగాన్ని బలోపేతం చేయాలి

# 'గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఏపీ'

## పనుల్లో వేగం పెంచండి: పవన్‌కల్యాణ్

- 'గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఏపీ' పనులు వేగవంతం చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశం.
- ఈ ఏడాది లక్ష్యాలను వచ్చే రెండు నెలల్లో పూర్తి చేయాలని సూచన.
- డివిజన్‌ల వారీగా పనుల పురోగతి, మొక్కల నాటకం, మడ అడవుల విస్తరణపై సమీక్ష.
- తీరప్రాంత పర్యావరణ పరిరక్షణ, సముద్ర కోతల నివారణే ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.
- గత రెండేళ్ల పురోగతికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని గుర్తుచేసిన పవన్.
- మడ అడవుల విస్తరణలో దేశంలో రెండో స్థానం సాధించే దిశగా కృషి చేసిన అధికారులకు అభినందనలు.



అమరావతి: తీర ప్రాంత పర్యావరణ పరిరక్షణ, కోతల నివారణ చర్యల్లో భాగంగా చేపట్టిన ప్రాజెక్టు గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పనుల్లో వేగం మరింత పెరగాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆదేశించారు. ఈ ఏడాది నిర్దేశిత లక్ష్యాలను వచ్చే రెండు నెలల్లో పూర్తిచేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని స్పష్టం చేశారు. గ్రేట్ గ్రీన్ వాల్ పనుల పురోగతిపై అటవీశాఖ ఉన్నతాధికారులతో పవన్ సమీక్షించారు.

2లో



## కాంగ్రెస్ నేతల దిగజారుడు విమర్శలు

### హరీష్ రావుపై క్షుద్రపూజల ఆరోపణలు దుర్మార్గం
### రేవంత్ కూడా ఇలాగే పూజలు చేస్తున్నారేమో
### మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

తెలంగాణ భవన్ ఉద్యమాల వేదిక ..పోరాటానికి ప్రతిరూపమైన వేదిక.. కుక్క కాటుకు చెప్పు దెబ్బ అనే కాంగ్రెస్ నేతల పిచ్చి ఆరోపణలకు కూడా సమాధానం చెప్పాల్సి వస్తోందని ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో దాసోజు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతీ పిచ్చోడికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని కేసీఆర్ అంటుంటారు. కాంగ్రెస్ నేతలు క్షుద్ర పూజలు అంటూ హరీశ్ రావు మీద వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. పేజి 2లో ▶



## జగన్ కళ్లలో ఆనందం కోసమే వైకాపా నేతల ఘోరాలు:

అమరావతి: వైకాపా నేతలు రాష్ట్రంలో చేస్తున్న అలజడులను చూసి ప్రజలు ఛీకొడుతున్నారని మంత్రి పార్థసారథి అన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్నూలు జిల్లాలో వైకాపా ఎమ్మెల్యే విరూపాక్షి వ్యవహరించిన తీరుపై మంత్రి ఓ వీడియో విడుదల చేశారు.

**వైకాపా ఎమ్మెల్యే విరూపాక్షి వీరంగం**

వైకాపాలో నేతలు కొనసాగాలంటే అరాచకాలు చేయాలని.. జగన్ కళ్లలో ఆనందం కోసమే ఘోరాలు చేస్తున్నారని మంత్రి దుయ్యబట్టారు. ఆ పార్టీ నేతలకు చట్టం అంటే భయం లేదని మండిపడ్డారు. దళితుల ఇంటిపై దాడికి పాల్పడి అరాచకం సృష్టించిన నేపథ్యంలో ఎమ్మెల్యే విరూపాక్షిని వైకాపా నుంచి సస్పెండ్ చేయాలని పార్థసారథి డిమాండ్ చేశారు.

## మాజీ మంత్రి అప్పలరాజు పోలీస్ కస్టడీకి కోర్టు అనుమతి



కాశీబుగ్గ: వైకాపా నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును ఒక రోజు పోలీస్ కస్టడీకి పలాస జూనియర్ సివిల్ జడ్జి అనుమతిచ్చారు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో గతనెల 10న జరిగిన రోడ్డు ప్రమాదంలో గొర్రెల కాపరి దానయ్య మృతి చెందిన విషయం విదితమే. ఈ కేసులో అప్పలరాజు కుమారుడు ఆరవ్ వర్మ, సిద్ధార్థ త్యాడీలను పోలీసులు అరెస్టు చేయగా బెయిల్‌పై విడుదలయ్యారు. ఇదే కేసులో ఏ3గా ఉన్న అప్పలరాజును అరెస్టు చేయగా ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా అంపోలులోని జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఈ క్రమంలో పలాస పోలీసులు అప్పలరాజు కస్టడీకి పిటిషన్ వేయగా ఒక రోజు అనుమతిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీసులు విచారించే అవకాశముంది.

## కాంగ్రెస్ నేతల ఆరోపణలు..

### లీగల్ నోటీసులు పంపిన హరీశ్‌రావు



హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ నేతలు అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీసులు పంపారు. హరీశ్‌రావుపై నిరాధార ఆరోపణలు చేశారని.. ప్రతిష్ఠకు భంగం కలిగించారని అందులో పేర్కొన్నారు. హరీశ్‌రావు క్షుద్రపూజలు చేశారని అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌గౌడ్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో తన న్యాయవాది ద్వారా హరీశ్ లీగల్ నోటీసులు పంపించారు.

# సంపాదకీయం

## సాక్ష్యంగా నిలవడం కూడా ఒక ప్రతిఘటనే!



భారతీయ సమకాలీన సాహిత్యంలో కె. సచ్చిదానందన్ ఒక విశిష్ట స్వరం. ఆయన మలయాళం, ఇంగ్లీషు భాషల్లో రాస్తారు. కవి, విమర్శకుడు, అనువాదకుడు, నాటకకర్త. ముప్పైకి పైగా కవితా సంపుటాలను వెలువరించారు. ప్రజాస్వామ్యం, మానవ స్వేచ్ఛ, ప్రకృతి, సాంస్కృతిక వైవిధ్యం వంటి అంశాలు ఆయన కవిత్వంలో నిరంతరం ప్రతిధ్వనిస్తాయి. ఈ ఇంటర్వ్యూలో సచ్చిదానందన్ యుద్ధాలు, కృత్రిమ మేధస్సు, పర్యావరణ సంక్షోభం, క్షీణిస్తున్న ప్రజాస్వామిక విలువల మధ్య కవిత్వం పాత్రను లోతుగా విశ్లేషించారు. సాంకేతికత ప్రపంచాన్ని ఎంతగా మార్చినా, మనిషిలోని కరుణను, జ్ఞాపకాన్ని, ఊహాశక్తిని, సత్యాన్వేషణను సజీవంగా ఉంచేది కవిత్వమేనని హృద్యంగా చెప్పారు. సినారె విశ్వంభర పురస్కారం అందుకున్న సందర్భంగా ఆయనతో ఈ ప్రత్యేక ముఖాముఖి.

మీరు తరచుగా కవిత్వాన్ని 'స్వరం లేనివారికి స్వరం ఇవ్వడం'గా నిర్వచిస్తారు. ప్రచార యంత్రాంగం, తప్పుడు సమాచారం, కోలాహలంతో నిండిన ఈ కాలంలో కవిత్వం ఇంకా సత్యాన్ని కాపాడగలదా?

మన కాలంలో కవిత్వం నిర్వర్తించాల్సిన ప్రధాన బాధ్యతల్లో ఒకటి వినిపించని స్వరాలను వినిపించడం, కనిపించని వాస్తవాలను కనిపించేలా చేయడం. అణగారినవారికి స్వరమవడం ద్వారా కవిత్వం ప్రజాస్వామ్యాన్ని మరింత సజీవంగా చేస్తుంది. నిజమే, కవిత్వం ఒక్కటే సమాజాన్ని మార్చలేదు. రాజకీయ, ఆర్థిక, వ్యవస్థాగత మార్పులు కూడా అవసరం. అయినప్పటికీ అబద్ధాల కోలాహలం, మీడియా విక్రయించే అర్ధసత్యాలు, ప్రయోజనాల కోసం సృష్టించబడే అసత్యాల మధ్య సత్యాన్ని నిలబెట్టే నైతిక శక్తిగా కవిత్వం మరింత అవసరమవుతోంది. అది కేవలం సత్యాన్ని చెప్పడమే కాదు, అసత్యాన్ని బహిర్గతం చేయాలి.

ఇప్పటికీ ప్రజా చైతన్యాన్ని ప్రభావితం చేసే శక్తి కవిత్వానికి ఉందా?

కవిత్వం ఒక్కటే ప్రపంచాన్ని మార్చగలదని నమ్మను. అలా అయితే శతాబ్దాలుగా న్యాయం కోసం స్వరం వినిపించిన కవుల కారణంగా ప్రపంచం ఇప్పటికే మారిపోయి ఉండేది. కానీ కవిత్వం మనుషులను మారుస్తుంది. అది ఇతరుల బాధలను అర్థం చేసుకునే సున్నితత్వాన్ని పెంచుతుంది. సత్యం పట్ల దాహాన్ని, న్యాయబద్ధమైన ప్రపంచం పట్ల ఆకాంక్షను మనసుల్లో నాటుతుంది. ఈ సున్నితత్వం మనుషులకే పరిమితం కాదు. చెట్లు, పక్షులు, జంతువులు, నదులు, కొండలు, ప్రకృతి ప్రపంచం మొత్తంపట్ల మన అనుబంధాన్ని మరింత గాఢం చేస్తుంది.

యుద్ధకాలంలో రాజకీయ ప్రసంగాలు, దౌత్య చర్చలు చేయలేని పనిని కవిత్వం ఏమి చేయగలదు? హింస, జాతీయవాదం, ద్వేషానికి వ్యతిరేకంగా అది ప్రతిఘటనగా మారగలదా?

సాక్ష్యంగా నిలవడం కూడా ఒక ప్రతిఘటనే! కవి తాను చూసిన సత్యాన్ని నిజాయితీగా చెప్పినప్పుడు అది అసత్యానికి వ్యతిరేకంగా నిలిచే శక్తిగా మారుతుంది. కులం, మతం, జాతి, వర్గం, లింగం, జాతీయత పేరుతో ఏర్పడే అన్ని రకాల ఆధిపత్యాలను కవిత్వం ప్రశ్నిస్తుంది. కవిత్వం సత్యం పక్షాన, న్యాయం పక్షాన, మానవ గౌరవం పక్షాన నిలిచే ఒక సృజనాత్మక ప్రతిఘటన. అది చరిత్రను నమోదు చేయడమే కాదు, చరిత్రలోని అన్యాయాలను ప్రశ్నించే ధైర్యవంతమైన స్వరంగా కూడా నిలుస్తుంది.

నేడు యుద్ధాలు ప్రత్యక్షం అనుభవంగా కంటే తెరల ద్వారా, అల్గారిథమ్ ద్వారా ఎక్కువగా తెలుస్తున్నాయి. అలాంటి సమయంలో కవులు ఎలా స్పందించాలి?

కవులు ఆయుధాలు ఎత్తుకోవాల్సిన అవసరం లేదు. కానీ 'కవిత్వం' మనుషుల్లో, వారి మనసుల్లో యుద్ధం పట్ల వ్యతిరేకతను పెంచగలదు. గాజాపై ప్రపంచవ్యాప్తంగా రాయబడిన కవితలను చూడండి. వాటిలో ఆగ్రహం ఉంది, కరుణ ఉంది, ముఖ్యంగా అమాయక చిన్నారుల పట్ల ప్రేమ, బాధ ఉన్నాయి. ఇలాంటి కవితలు గణాంకాల వెనుక దాగి ఉన్న మనుషులను మన ముందుకు తీసుకొస్తాయి. అవి పాఠకుల హృదయాలను కరిగిస్తాయి, అణచివేతపై ఆగ్రహాన్ని రగిలిస్తాయి, బాధితుల పట్ల సంఘీభావాన్ని పెంచుతాయి. అల్గారిథమ్‌లు సంఖ్యలను చూపిస్తే, కవిత్వం ఆ సంఖ్యల వెనుక జీవితాలను చూపిస్తుంది.

కృత్రిమ మేధస్సు (ఏఐ)ను మీరు సాహిత్యానికి ముప్పుగా చూస్తారా?

ఒకవేళ కృత్రిమ మేధస్సు నిజమైన ఊహాశక్తిని, స్వతంత్ర సృజనాత్మకతను పొందితే అది మానవ సృజనకు సవాలుగా మారవచ్చు. కానీ మానవ సృజన అనేది అనుభవం, జ్ఞాపకం, ఊహ, భాషల సమ్మేళనం. యంత్రాలు సమాచారాన్ని విశ్లేషించగలవు, భాషను అనుకరించగలవు. కానీ ప్రేమలో పడవు, బాధను అనుభవించవు, విశ్వం ముందు ఆశ్చర్యపోవు.

యంత్రాలు భాషను సంపూర్ణంగా అనుకరించగలిగినా, శాశ్వతంగా కవితాత్మకంగా మిగిలేది ఏమిటి?

ఈ పదాన్ని వాడేందుకు అనుమతిస్తే, దానిని నేను 'ఆత్మ' అని పిలుస్తాను. మనలోని అత్యంత లోతైన స్థాయిలో ఉండే, పూర్తిగా వ్యక్తం చేయలేని ఒక అంతరంగ సత్యం అది. అదే మనల్ని ఈ విశ్వంతో, సమస్త జీవంతో ముడిపెట్టే అదృశ్య అనుబంధం.

అనేక భాషల కవిత్వాన్ని అనువదించారు. అనువాద రచన గురించి చెప్పండి?

భాషలు వేరైనా, మానవ అనుభవాల గుండెకాయ ఒకటేనని అనువాదం నాకు నేర్పింది. ప్రేమ, దుఃఖం, ఆనందం, కోపం, వియోగం, సంఘర్షణ ఇవి ప్రతి సంస్కృతిలో వేర్వేరు రూపాల్లో వ్యక్తమవుతాయి. కానీ వాటి మూలభావం ఒక్కటే. అందుకే నేను కవిత్వాన్ని "మానవజాతి పంచుకునే ఉమ్మడి భాష"గా భావిస్తాను.

కవిత ఒక భాష నుంచి మరొక భాషలోకి ప్రయాణించినప్పుడు ఏమి కోల్పోతుంది? ఏమి పొందుతుంది?

అనువాదం ఒక పునర్జన్మ. మూల కవిత కొన్ని ధ్వనులను, లయలను, సాంస్కృతిక సూచనలను కోల్పోవచ్చు. కానీ అదే సమయంలో మరో భాష స్వరాన్ని, నాదాన్ని, భావ సంపదను పొందుతుంది. అందువల్ల అనువాదం కేవలం పదాల మార్పు కాదు. అది ఒక సృజనాత్మక పునర్నిర్మాణం.

ప్రపంచీకరణ యుగంలో స్థానిక భాషలు పరిస్థితి?

ప్రపంచవ్యాప్తంగా అనేక భాషలు అంతరించిపోతున్నాయి. కొన్ని సందర్భాల్లో చివరి వ్యక్తి మరణించగానే ఆ భాష కూడా అంతరించిపోయింది. అయినప్పటికీ భారతదేశ పరిస్థితి భిన్నంగా ఉంది. ఇక్కడి భాషా వైవిధ్యం అపారం. భాషలు కేవలం సంభాషణ సాధనాలు కావు; అవి జ్ఞాపకాలు, సంస్కృతి, ఆత్మగౌరవం, చరిత్రల నిలయాలు. అందుకే అవి ప్రతిఘటనకు, పునరుజ్జీవనానికి కేంద్రాలుగా మారగలవు.

ప్రకృతి మీ కవిత్వంలో కేంద్ర స్థానాన్ని ఆక్రమించింది. నేటి పర్యావరణ సంక్షోభాన్ని మీరు ఎలా చూస్తారు?

భూతాపం, ధ్రువ ప్రాంతాల మంచు కరుగుదల, సముద్ర మట్టాల పెరుగుదల, అడవుల విధ్వంసం ఇవన్నీ మనుషుల స్వార్థం, మానవ అత్యాశ ఫలితాలు. మనిషి ప్రకృతికి యజమాని కాదు. ప్రకృతిలోని అనేక జీవరాశుల్లో ఒక భాగం మాత్రమే. ప్రకృతితో తెగిపోయిన బంధాన్ని పునరుద్ధరించడంలో కవిత్వానికి ప్రత్యేక పాత్ర ఉంది. విశ్వం అనే మహారహస్యం పట్ల ఆశ్చర్యాన్ని నిలబెట్టడం కూడా కవిత్వం చేసే పని.

ముమ్మందు కవిత్వం మరింత అంతర్జాతీయమవుతుందా? లేక స్థానికతలోనే మూలాల్ని పెంచుకుంటుందా?

ఈ రెండూ పరస్పర విరుద్ధాలు కావు. ఒక స్థానిక అనుభవం గొప్ప కవిత్వంలో విశ్వమానవీయ అనుభవంగా మారుతుంది. స్థానికతను అధిగమించి విశ్వవ్యాప్త మానవ పరిమాణాన్ని సంతరించుకోవడమే కవిత్వం ప్రత్యేకత.

# కాంగ్రెస్ నేతల దిగజారుడు విమర్శలు

మొదటిపేజీ తరువాయి

ఇది రాజ్యాంగం ప్రసాదించిన విలువలను కించపరచడమే.. కాంగ్రెస్ నేతలు అత్యంత నీచానికి పాల్పడు తున్నారు.. కనకపు సింహాసనం మీద శునకాన్ని కూర్చోబెట్టినట్టుగా రేవంత్ హయాంలో గాంధీ భవన్‌ను బూతుల అడ్డాగా మార్చారు. గాంధీ వచ్చి కూర్చున్న భవన్‌ను అపవిత్రంగా మార్చారన్నారు. సెక్యులరిజం భావనను కాంగ్రెస్ నేతలు అపహాస్యం చేస్తున్నారు. హరీష్ రావు క్షుద్ర పూజలు చేశారు అని అసత్యపు ప్రచారం చేస్తున్నారు. హిందువులను అగౌరవ పరుస్తున్నారు.. శివతత్వాన్ని అవమాన పరుస్తున్నారని దాసోజు శ్రవణ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణ మేలు కోసం కేసీఆర్ చండీ యాగం చేశారు. ప్రజలు చెడిపోవడం కోసం పూజలు ఎన్నడూ చేయలేదు. ఎన్టీఆర్ మీద కూడా శవపూజ చేశారని ఇలాంటి వారే దుష్ప్రచారం చేశారు. హరీశ్ రావు అనేక అంశాల మీద ప్రభుత్వం పై పోరాడుతున్నారు. అందుకే హరీష్ రావు మీద కక్ష గట్టి అడ్డమైన ఆరోపణలు చేస్తున్నారు. హరీష్ రావు శివమొగ్గ ముఖంబికా ఆలయాన్ని సందర్శించుకుంటే క్షుద్ర పూజలు చేసినట్టుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. ముఖాంభికా దేవి ఎవరు.. ? శక్తి స్వరూపిణి ..అమ్మ వారిని రాజకీయాలకు వాడుకుంటున్న కాంగ్రెస్ నేతల నోళ్లు పడిపోతాయని దాసోజు హెచ్చరించారు.రేవంత్ రెడ్డే అద్దంకి, సామ రామ్మోహన్ రెడ్డితో క్షుద్ర పూజలు అని మాట్లాడిస్తున్నారు. శివమొగ్గ ఆది శంకరాచార్యులు తిరగాడిన అత్యంత పవిత్ర ప్రాంతం.. తమిళనాడు సీఎం విజయ్ కాంగ్రెస్ తో ఉన్నారు.. ఆయన కూడా ముకాంబికా దేవాలయం వెళ్లారు.. విజయ్ కూడా క్షుద్ర పూజలు చేశారా ..? అని దాసోజు శ్రవణ్ కుమార్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ, సిద్దరామయ్య ,శివకుమార్ కూడా అనేక గుడులు తిరుగుతున్నారు.. వాళ్లు కూడా క్షుద్రపూజలు చేస్తున్నారా..? రేవంత్ కూడా క్షుద్ర పూజలు చేస్తున్నారని ప్రచారం ఉంది.. ఉత్తమ్ ,భట్టి ల ప్రభావం తగ్గించేందుకు రేవంత్ రెడ్డి కూడా క్షుద్ర పూజలు చేశారని అనగలం.. రేవంత్ క్షుద్ర పూజలు చేశారు కనుకే 2034 దాకా సీఎం గాఉంటానని అంటున్నారా ? ?హరీష్ రావు పై క్షుద్ర పూజల ఆరోపణలు చేసినందుకు రేవంత్ రెడ్డి ,మహేష్ కుమార్ గౌడ్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాని దాసోజు డిమాండ్ చేశారు. తొండల భాష ,పేగుల భాష నుంచి క్షుద్ర పూజల స్థాయికి దిగజార్చారు. ప్రజలతోనే కాదు అమ్మ వారితో పెట్టుకున్నారు. ఇక వారు తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే. శాస్త్రీయ దృక్పథాన్ని మరిచి క్షుద్ర పూజలు అని చిల్లరమల్లర మాటలు మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు తమ పార్టీ స్థాయిని దిగజార్చారన్నారు.

# సాగునీటి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖతోపాటు సంబంధిత చట్టబద్ధ సంస్థల వద్ద పెండింగ్‌లో ఉన్న ప్రతి అర్హమైన ప్రతిపాదనను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టుల పర్యావరణ అనుమతులు, న్యాయపరమైన అంశాలు, పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంపై సోమవారం రోజున రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ బలరాం నాయక్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. సుప్రీంకోర్టు తాజా తీర్పులో పేర్కొన్న అంశాలను ప్రస్తావించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, గతంలో చట్టబద్ధంగా పర్యావరణ అనుమతులు పొందిన ప్రాజెక్టులకు ఆ రక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికే పరిశీలనలో ఉన్న దరఖాస్తులను సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. గతంలో తిరస్కరణకు గురైన ప్రతిపాదనలను ప్రాజెక్టులవారీగా సమగ్రంగా పరిశీలించి, సాంకేతిక, విధానపరమైన లోపాలను సరిదిద్దిన అనంతరం చట్టపరంగా అవకాశం ఉన్నచోట తిరిగి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల పర్యావరణ అనుమతులపై సుదూర ప్రభావం చూపగల ఈ తీర్పు వెలువడటం వెనుక తెలంగాణ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు సాధించేందుకు నిరంతరంగా సాగించిన న్యాయపోరాటం ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ తీర్పులోని న్యాయసూత్రాలను లోతుగా అధ్యయనం చేసి, రాష్ట్రంలోని ప్రతి ప్రాజెక్టుకు అవి ఏ విధంగా వర్తిస్తాయో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. తెలంగాణ సాగునీటి ప్రయోజనాల పరిరక్షణలో అంతర్రాష్ట్ర విభాగం అత్యంత కీలకమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆ విభాగాన్ని తగిన సాంకేతిక, పర్యావరణ, న్యాయ నిపుణులతో మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం, జాతీయ హరిత ట్రిబ్యునల్?ఎన్‌జీటీ, సుప్రీంకోర్టు, ఇతర న్యాయస్థానాలు, చట్టబద్ధ సంస్థల ముందు తెలంగాణ వాదనను శాస్త్రీయ ఆధారాలు, సమగ్ర పత్రాలతో బలంగా వినిపించే సామర్థ్యాన్ని పెంపొందించాలన్నారు. రతి ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి చరిత్ర అధికారుల వద్ద అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. అసలు పర్యావరణ అనుమతులు, ఆ తర్వాత ప్రాజెక్టు పరిధిలో చోటుచేసుకున్న మార్పులు, రీడిజైన్, విస్తరణ, ప్రాజెక్టు ప్రాంత మార్పు, పెండింగ్ దరఖాస్తులు, న్యాయస్థానాల్లో కొనసాగుతున్న కేసులు, పాటించాల్సిన నిబంధనలు, జరిమానాలు ఉంటే వాటి వివరాలు?ఇలా ప్రతి అంశాన్ని ఒకే సమగ్ర దస్త్రంలో పొందుపరచాలని ఆదేశించారు. పర్యావరణ అనుమతుల సాధనకు మంత్రి దశలవారీ కార్యాచరణను నిర్దేశిరచారు. ప్రతి ప్రాజెక్టుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి, అందుబాటులో ఉన్న పత్రాలు, రికార్డులన్నింటినీ ఏడు రోజుల్లో సమీకరించాలని ఆదేశించారు. నవీకరించిన పర్యావరణ అధ్యయనాలు, నిబంధనల అమలు నివేదికలు, భూ రికార్డులు, న్యాయపరమైన పత్రాలు, ఇతర అవసరమైన దస్త్రాలను 30 రోజుల్లో సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ప్రధాన పరిపాలనా ప్రక్రియతోపాటు దరఖాస్తుల తయారీ, పరిశీలన, సమర్పణకు సంబంధించిన దశలను 60 రోజుల్లో పూర్తిచేయాలని సూచించారు. చట్టబద్ధ విధానాలు, సంబంధిత సంస్థల పరిశీలనకు లోబడి సాధ్యమైన ప్రతి ప్రాజెక్టుకు ఆరు నెలల్లో పర్యావరణ అనుమతులు సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. ప్రాజెక్టుల పురోగతిపై ప్రతి వారం నివేదిక సమర్పించాలని, ప్రతి నెలా ఉన్నతస్థాయిలో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. నిర్ణీత గడువుల అమలులో అలసత్వం, నిర్లక్ష్యానికి ఏమాత్రం తావులేదని స్పష్టం చేశారు. ర్యావరణ ప్రభావ అధ్యయనాలు, పునరావాస?పునర్నిర్మాణ ప్రణాళికలు, అటవీ అనుమతుల దస్త్రాలు, భూసేకరణ రికార్డులు, న్యాయస్థానాల్లో దాఖలు చేయాల్సిన కౌంటర్ అఫిడవిట్ల తయారీలో ఏ చిన్న లోపం ఉన్నా మొత్తం అనుమతుల ప్రక్రియ ఆలస్యమయ్యే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. అందువల్ల ప్రతి పత్రం సాంకేతికంగా, న్యాయపరంగా లోపరహితంగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రాజెక్టు డిజైన్లలో గణనీయమైన మార్పులు చేపట్టే ముందే పర్యావరణ, అటవీ, పునరావాసం, భూసేకరణ, పరిహారం తదితర అంశాలను పరిష్కరించాలని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనలను ముందుగానే పాటించడం ద్వారా న్యాయపరమైన వివాదాలను నివారించవచ్చని, అదే సమయంలో రైతులు, భూ యజమానులు, ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాల న్యాయబద్ధమైన ప్రయోజనాలను పరిరక్షించవచ్చని పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ఎంత ముఖ్యమో, వాటి పరిధిలో భూములు, జీవనోపాధి కోల్పోతున్న కుటుంబాలకు న్యాయం చేయడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయం?ఈ మూడింటి మధ్య సమతుల్యత ఉండేలా ప్రాజెక్టుల కార్యాచరణ కొనసాగాలని సూచించారు. గౌరవెల్లి ప్రాజెక్టును ప్రత్యేకంగా సమీక్షించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పంప్‌హౌస్‌ను పూర్తిస్థాయిలో నిర్వహణకు సిద్ధంగా ఉంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఇంజినీర్లను ఆదేశించారు. పంపులను వినియోగంలోకి తీసుకొచ్చే సమయానికి ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందుగానే తనిఖీలు, పరీక్షలు, అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. నిర్దేశిత ప్రామాణిక నిర్వహణ విధానాలను?ఎస్‌ఓపీలను?కచ్చితంగా అమలు చేయాలన్నారు. ప్రాజెక్టు ఎడమ, కుడి కాలువ వ్యవస్థలను ఇంజినీరింగ్ బృందాలు సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. నీటి స్వేచ్ఛాయుత ప్రవాహానికి అడ్డుగా

ఉన్న అవరోధాలను గుర్తించి, అత్యవసర పనులకు అంచనాలు సిద్ధం చేయాలని చెప్పారు. అసంపూర్తిగా ఉన్న కాలువ తవ్వకాలు, గట్ల తొలగింపు లేదా కోత అవసరాలు, నీటి విడుదల కేంద్రాలు, గ్రామాల మధ్య అనుసంధానం, రహదారి క్రాసింగ్‌లు, ప్రజల రాకపోకలకు అవసరమైన వంతెనలు తదితర అంశాలన్నింటినీ ఈ తనిఖీల పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. ప్రస్తుతం ప్రధాన ప్రాధాన్యం అత్యంత కీలకమైన అవరోధాలను తొలగించి, సాధ్యమైనంత త్వరగా నీటిని తరలించగల సామర్థ్యంతో ప్రధాన కాలువల వ్యవస్థను సిద్ధం చేయడమేనని మంత్రి స్పష్టం చేశారు. సీతారామ సాగర్ ప్రాజెక్టుకు అవసరమైన అధ్యయనాలు, పర్యావరణ పత్రాలను ఏమాత్రం ఆలస్యం లేకుండా నవీకరించాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. సంబంధిత అనుమతి లేదా న్యాయపరమైన ఆమోదం లభించిన వెంటనే పనులను పునఃప్రారంభించేందుకు వీలుగా చేపట్టాల్సిన ప్యాకేజీలకు సంబంధించిన ఇంజినీరింగ్ ప్రణాళికలు, అంచనాలు, టెండర్ పత్రాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని చెప్పారు.

# 'గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఏపీ'

## పనుల్లో వేగం పెంచండి: పవన్‌కల్యాణ్

మొదటిపేజీ తరువాయి

డివిజన్లవారీగా నిర్దేశించిన లక్ష్యాలు ఎంత వరకు పూర్తి చేశారు? ఇప్పటి వరకు ఎన్ని మొక్కలు నాటారు? ఈ ఏడాది మడ అడవులు ఎంత విస్తీర్ణంలో నాటనున్నారు? తదితర వివరాలను అంశాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రేట్ గ్రీన్ వాల్ లక్ష్యసాధనలో భాగంగా గత రెండేళ్లలో సాధించిన పురోగతికి జాతీయ స్థాయి గుర్తింపు లభించిన అంశాన్ని పవన్ గుర్తు చేశారు. మడ అడవుల విస్తరణలో దేశంలో రెండో స్థానం సాధించేందుకు కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు.

# జగన్ క్రెడిట్ అంటే నాలుగు కత్తులు..

మొదటిపేజీ తరువాయి

అమరావతి: వైకాపాలోని కొందరు నేతలు ప్రజలకు నీతులు చెబుతున్నారని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఎద్దేవా చేశారు. నేరాలు చేసిన నేతలు ఎక్కడున్నా తీసుకొచ్చి శిక్షిస్తామన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయంపై వైకాపా నేతల వ్యాఖ్యలు సరికాదన్నారు.

"మేం చేసిన పనులను జగన్ క్రెడిట్ చోరీ చేస్తున్నారు. ఆయనకు క్రెడిటే లేదు.. చోరీ ఎక్కడిది. క్రెడిట్ అనే పదం జగన్‌కు వర్తించదు. ఆయన క్రెడిట్ అంటే.. నాలుగు కత్తులు, నాలుగు గొడ్డళ్లు.. హత్యలు చేసినవాళ్లని వెనకేసుకుని రావడం, బూతులు మాట్లాడిన వాళ్లకు మంత్రి పదవులు ఇవ్వడమే ఆయనకు తెలుసు. శస్త్రచికిత్స చేయించుకున్న సొంత చెల్లినే పరామర్శించలేదు. నేరాలు చేసి జైళ్లలో ఉన్నవారిని మాత్రం జగన్ పరామర్శిస్తున్నారు" అని సంధ్యారాణి విమర్శించారు.

# టీజీఎస్ ఆర్టీసీలో 1,743 ఉద్యోగాల ఎంపిక ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి

ఆర్టీసీలో డ్రైవర్, శ్రామిక్ పోస్టుల ఎంపిక ఫలితాలను తెలంగాణ పోలీసు నియామక మండలి (ఒ్తూ=దీ) సోమవారం విడుదల చేసింది. గతేడాది సెప్టెంబర్ 17న మొత్తం 1743 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా.. మొత్తం 1604 మంది అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిపింది. ఈ మేరకు వెబ్‌సైట్‌లో ఓ నోట్‌ను విడుదల చేసింది. 1000 డ్రైవర్ పోస్టులకు 894మంది ఎంపిక కాగా.. 743 శ్రామిక్ పోస్టులకు 710మంది ఎంపికయ్యారు. డ్రైవర్ పోస్టుకు సంబంధించిన డ్రైవింగ్ టెస్ట్ మార్కుల షీట్‌లు అభ్యర్థుల లాగిన్‌లలో అందుబాటులో ఉన్నాయని వెల్లడించింది.

సెలక్షన్ జాబితాలు, అన్ని కేటగిరీల వారీగా కటాఫ్ మార్కులను తమ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు బోర్డు తెలిపింది. తుది నియామకం అభ్యర్థుల క్యారెక్టర్, ప్రవర్తన వెరిఫికేషన్, వైద్య పరీక్షల్లో అర్హత సాధించడంపై ఆధారపడి ఉంటుందని పేర్కొంది. ఆగస్టు 7న ఉదయం 8గంటల నుంచి 11వ తేదీ అర్ధరాత్రి వరకు డిజిటల్ రూపంలో అటెస్టేషన్ ఫారం నింపాల్సి ఉంటుందని తెలిపింది. ఆగస్టు 17న మూడు కాపీల అటెస్టేషన్ ఫారాలు, సంబంధిత ధ్రువపత్రాలను ఆయా పోలీస్ జిల్లా, కమిషనరేట్ కార్యాలయాల్లో సమర్పించాలని బోర్డు ఛైర్మన్ వీవీ శ్రీనివాసరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# సహజీవనంలో ఉండే మహిళలకూ గృహ హింస చట్టం

దిల్లీ: సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించింది. సహజీవనంలో ఉండే మహిళలకు కూడా గృహ హింస, వరకట్న వేధింపుల నిరోధక చట్టం (సెక్షన్ 498ూ) వర్తిస్తుందని జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్. కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. వివాహం చేసుకోకపోయినా, పెళ్లి లాంటి బంధంతో కలిసి ఉండే మహిళలపై జరిగే హింస కూడా తీవ్రమైనదేనని ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

గృహ హింస నుంచి రక్షణ కల్పించడంలో చట్టబద్ధంగా వివాహం చేసుకున్న మహిళకు, సహజీవనం చేస్తూ.. వివాహం తరహా సంబంధంలో ఉన్న మహిళకు మధ్య వ్యత్యాసం చూపడం సరికాదని అభిప్రాయపడింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని, దేశంలోని ప్రతి వ్యక్తికి చట్టం సమాన రక్షణ కల్పిస్తుందన్న ఆర్టికల్ 14ను ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది. అయితే, వివాహం చేసుకునే ఉద్దేశంతో సహజీవనం చేసే వారికి మాత్రమే ఈ తీర్పు వర్తిస్తుందని స్పష్టం చేసింది.

# పంచాయతీ కార్మికుల మూకుమ్మడి సమ్మెబాట

మొదటిపేజీ తరువాయి

**మొగల్తూరు ఆగష్టు 03 జనసముద్రం ప్రతినిధి**

మొగల్తూరు గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుల మూకుమ్మడి సమ్మె ప్రభావం గ్రామంలో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రధాన కూడళ్లు, మార్కెట్ ప్రాంతాలు, రద్దీ వీధుల్లో చెత్తాచెదారాలు పేరుకుపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.




రోడ్లపై ప్లాస్టిక్ వ్యర్థాలు, కూరగాయల అవశేషాలు, గృహ వ్యర్థాలు పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ప్రజలు రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, దోమలు, ఈగలు పెరిగి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన





వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్మికుల సమ్మె కారణంగా చెత్త సేకరణ పూర్తిగా నిలిచిపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని కార్మికులతో చర్చలు జరిపి సమ్మెకు ముగింపు పలకడంతో పాటు గ్రామంలో పేరుకుపోయిన చెత్తను అత్యవసరంగా తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. లేనియెడల ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని చూచిస్తున్నారు.

ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య నిర్వహణను తక్షణమే పునరుద్ధరించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 3, 2026:**





ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతి రామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తుల స్వీకరించారు. కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామపంచాయతీ లోని 5వ వార్డు సభ్యుడు ఏనుగు జనార్దన్ రెడ్డి తన దరఖాస్తులో గ్రామ సర్పంచ్ ఎలాంటి ప్రభుత్వ ఉత్తర్వులు, గ్రామపంచాయతీ తీర్మానం చేయకుండా ఏకపక్షంగా పంచాయతీ భవనాన్ని కూల్చివేసి, కార్యాలయ రికార్డులను భద్రపరచకుండా నిర్లక్ష్యం చేయడంపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. మంచిర్యాల పట్టణంలోని జవహర్ నగర్ కు చెందిన దేవి సుమలత తన కుమారుడికి 5వ తరగతిలో సీటు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం వేలాల గ్రామానికి చెందిన ప్యాగ శారద తన తాత సాదా బైనమా ద్వారా భూమి కొనుగోలు చేయగా 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నామని, 2020లో సాదా బైనమా పై దరఖాస్తు చేసుకున్నామని, పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన లక్కాకుల నర్సింగం తనకు గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, ఇట్టి భూమి రికార్డులలో సీలింగ్ పట్టాగా చూపుతోందని, సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మున్సిపల్ పరిధిలోని అభినవ కాలనీ వాసులు తమ కాలనీలో రహదారి నిర్మాణం, నీటి నిల్వల నివారణ, వీధి దీపాల ఏర్పాటు, కనీస సదుపాయాలు కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం రాజారాం గ్రామానికి చెందిన సేదం సంతోష తాము సాదాబైనమా కొరకు మీ-సేవ లో దరఖాస్తు చేసే సమయంలో జరిగిన పొరపాటును సవరించేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కు చెందిన వేల్పుల ఐలయ్య దివ్యాంగుడు అయిన తన 3 వీలర్ దివ్యాంగుల వాహనం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 70 దరఖాస్తులు అందరిని, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతి రామ్, ట్రైనీ కలెక్టర్ వలియత్ అలీ లతో కలిసి బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న "10 కోట్ల నశా ముక్తి ప్రతిజ్ఞ మహా అభియాన్--2026" గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ వ్యసన రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. యువత మాదకద్రవ్యాల వ్యసనానికి దూరంగా ఉండేలా విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, వ్యసన రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ నెల 6 నుండి 20వ తేదీ వరకు నిర్వహించనున్న మహా అభియాన్‌లో భాగంగా జిల్లాలోని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, సామాజిక సంస్థలలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు, వ్యసన రహిత భారతదేశం కోసం జాతీయ ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కలిసికట్టుగా కాపాడుకుందాం,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 3, 2026:**





మొక్కలు నాటి సంరక్షించుకొని పర్యావరణాన్ని కలిసికట్టుగా కాపాడుకుందాం అని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రాముని చెరువు ప్రాంతంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానేష్ లతో కలిసి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని, తద్వారా పర్యావరణాన్ని కాపాడుకుందాం అని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాముని చెరువు సుందరీకరణ కొరకు నిధులు మంజూరు చేసి చర్యలు చేపడుతున్నామని, ఈ ప్రాంతంలో పచ్చదనం పెంపొందించడం, పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడం, వాకింగ్ కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో సమతుల్య వాతావరణం కొరకు మొక్కలు నాటి కాపాడవలసిన ఆవశ్యకత ఉందని తెలిపారు.

మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ స్థలాలు, కార్యాలయాలు, విద్యాసంస్థలలో, అవకాశం ఉన్న ప్రాంతాలలో మొక్కలు నాటి సంరక్షించాలని, కాలుష్య నియంత్రణకు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. మార్పులను నియంత్రించి సమతుల్య వాతావరణం నెలకొల్పేందుకు సమిష్టిగా పనిచేయాలని తెలిపారు. గతంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాంతం అడవుల జిల్లాగా ప్రసిద్ధి చెందిందని, ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో అటవీ శాతం తగ్గిందని, తిరిగి పెంపొందించేలా అందరం కలిసి కృషి చేద్దామని, ప్రకృతిని కాపాడుకుందాం అని తెలిపారు.

అనంతరం హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామపంచాయతీ పరిధిలో వి బి జి రామ్ జి పథకంలో భాగంగా 5 లక్షల రూపాయలతో ఫాం పాండ్ (పంట కుంట), బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ పనులకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, ఆత్మ చైర్మన్ మురళి, గ్రామ సర్పంచ్ బొడ్డు భూమన్న, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో భవిష్యత్తులో ఏర్పడే నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా ఫామ్ పాండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, వ్యవసాయ భూ ములలో పంట కుంట, గ్రామాలలో ఊట కుంటలు, భూగర్భ జలాల అభివృద్ధి కొరకు ప్రభుత్వ భవనాలు, కార్యాలయాలు, విద్యాసంస్థలలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని తెలిపారు. వర్షపు నీరు వృధా పోకుండా ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్, కుంటల ద్వారా నిల్వచేసి భూగర్భ జలాన్ని పెంపొందించాలని తెలిపారు. నీటి అవసరం ఉన్న సమయంలో ఫాం పాండ్ లో ఉన్న నీరు ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులు ప్రభుత్వ సూచన మేరకు వరి మినహా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని, తక్కువ నీటి అవసరంతో త్వరగా దిగుబడి వచ్చే పంటల సాగు ద్వారా ఆదాయం పొందవచ్చని సూచించారు.

## గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.

గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విత్తన మేళ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, మంచిర్యాల శాసనసభ్యులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టు, గోదావరి నదిలో నీరు రాకపోవడంతో భూగర్భజల శాతం పడిపోయిందని, బోర్లలో సైతం నీరు తగ్గిందని, ప్రాజెక్టు నుండి త్రాగునీటి అవసరానికి మాత్రమే నీటిని నిల్వ చేయడం జరిగిందని తెలిపారు. ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ సూచనల ప్రకారం రైతులు తక్కువ నీటి అవసరం ఉన్న ఆరుతడి పంటలు అయిన పత్తి, పప్పుధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని తెలిపారు. రైతుల సౌకర్యం ఫాం పాండ్ కు శంకుస్థాపన చేయడం జరిగిందని, త్వరలో పనులు పూర్తి చేసి నీటిని నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు నీటిని అంచనా వేసుకొని నీటి అవసరాన్ని ఆలోచించి పంటలు సాగు చేయాలని, రాబోవు 3 నెలలలో తక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. నానో డి ఏ పి, నానో యూరియా అవసరం మేరకు జిల్లాలో అందుబాటులో ఉందని, రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని, చెట్లను కాపాడుకోగలిగితే భవిష్యత్తు పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం 40 శాతం మాత్రమే నమోదు అయిందని, కడెం నుండి వచ్చే నీరు ఒక పంటకు మాత్రమే సరిపోతుందని, ఇప్పటికే నారు వేసిన పంటకు నీరు అందుతుందని, ఇకపై వరి నారు వేయాలనుకునే రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని తెలిపారు. పెసర, కందులు వంటి ప్రత్యామ్నాయ పంటలు, కూరగాయలు, అంతర పంటల సాగు చేసే విధంగా రైతులు ఆలోచించాలని తెలిపారు. తక్కువ నీరు, తక్కువ కష్టం, తక్కువ పెట్టుబడి ఉండే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గుచూపాలని తెలిపారు. రైతులకు నష్టం తగ్గించి నీటి వనరులను సంరక్షించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు నాణ్యమైన సేవలు అందించాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 3, 2026:**



ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా సేవలు అందించేందుకు ప్రత్యేక విద్య ఉపాధ్యాయులకు నిర్వహించే ప్రతి శిక్షణను సద్వినియోగం చేసుకుని, శిక్షణలో పొందిన విజ్ఞానాన్ని విద్యార్థుల అభ్యున్నతికి వినియోగించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రత్యేక విద్య ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు తన వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడానికి, నూతన బోధనా విధానాలను అవగాహన చేసుకోవడానికి, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడానికి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు విద్యను అందించడం ఒక గొప్ప బాధ్యత మాత్రమే కాకుండా అదృష్టంగా భావించాలని, వారి జీవితాలలో సానుకూల మార్పు తీసుకురావడంలో ప్రత్యేక విద్య ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతి ప్రత్యేక విద్య ఉపాధ్యాయుడు తమ ఐఆర్‌సీ కేంద్రాలలో సమర్థవంతంగా అమలు చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సహాయక సేవలను అందించాలని సూచించారు. ప్రత్యేక అవసరాలున్న ప్రతి విద్యార్థి విద్యా హక్కులను పరిరక్షిస్తూ, వారికి సమగ్ర విద్యను అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో నిర్వహించనున్న సదరం శిబిరాల కోసం అవసరమైన లబ్ధిదారుల జాబితాను ముందుగానే సిద్ధం చేసి, అర్హులైన విద్యార్థులకు వైకల్య ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హత గల ప్రతి విద్యార్థికి అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్స్ కో-ఆర్డినేటర్ జంబోజు సత్తయ్య, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ కె.కృష్ణమూర్తి, కోర్స్ ఇన్‌చార్జ్ కె.చౌదరి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రమేష్, డీఆర్‌పీలు, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు, ఐఈఆర్‌పీలు పాల్గొన్నారు.

# శ్రీ చండీ సహిత మహా యాగంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీ జైపాల్ యాదవ్ గారు





కల్వకుర్తి లో నిర్వహిస్తున్న 91 విశ్వశాంతి మహా చండీయాగం అత్యంత వైభవోపేతమైన శ్రీ చండీ సహిత మహా యాగం మహోత్సవంలో కల్వకుర్తి బి.ఆర్.ఎస్. పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ జైపాల్ యాదవ్ గారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా యాగశాల వద్ద వేద పండితులు శ్రీ జైపాల్ యాదవ్ గారికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాగంలో పాల్గొని అమ్మవారి, పరమేశ్వరుని ఆశీర్వాదాలు పొందిన జైపాల్ యాదవ్ గారు, రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రార్థించారు.

యాగాలు భారతీయ సనాతన సంస్కృతికి ప్రతీకలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యత, ధార్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని శ్రీ జైపాల్ యాదవ్ గారు పేర్కొన్నారు. ఈ మహా యాగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న యాగ నిర్వాహకులు, వేద పండితులను అభినందిస్తూ, కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, యాగ నిర్వాహకులు, వేద పండితులు, ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమాయకపు ఆదివాసులను కొట్టిన ఫారెస్ట్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి కానపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కండ్లే శ్రావణ్ కుమార్**



ఆగస్టు 3 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ఇంధన్ పల్లి నాయకపు గూడ కు చెందిన ఐదుగురు యువకులను వాగులో చేపలు పడుతున్నారన్న కారణంతో అటవీ శాఖ రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ మరియు ఆయన సిబ్బంది దాడి చేసి వారిని ఇష్టమొచ్చినట్టు వీపులపైన చేతులపైన కర్రలతో కొట్టినారు.ఒక యువకుని చేతి వేలు విరిగింది విషయం తెలిసిన సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకపుగూడ చేరుకొని, బాధితులతో మాట్లాడి, జరిగిన విషయం అంతా తెలుసుకొని, గ్రామ ప్రజలందరితో సమావేశమై వారికి మనో ధైర్యాన్ని కల్పించి మాట్లాడనైనది కామ్రేడ్ కనికరపు అశోక్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ గతంలో కూడా 10 మంది మహిళలను ఈ చేపల వేట చేసినందుకు రోజంతా రేంజ్ లో బంధించి సాయంత్రం గొడవ అనంతరం విడిచిపెట్టినారని ఈ విధంగా ఆదివాసులపై ఫారెస్ట్ అధికారుల దాడులు దౌర్జన్యాలు అధికమైనాయని అన్నారు అట్లనే జన్నారం మండల గ్రామాల రోడ్లు ఇండ్ల నిర్మాణాలు, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సప్లై కాకుండా అడ్డుకొని, జన్నారం మండల అభివృద్ధికి ఆటంకంగా ఈ ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలు పెరిగిపోయినాయి అన్నారు

**వెంటనే రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ ను సస్పెండ్ చేయాలి**

అన్యాయంగా ఆదివాసి యువకులపై దౌర్జన్యంగా దాడి చేసి గాయ పరచిన ఫారెస్ట్ రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ మరియు సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేసి, వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

కామ్రేడ్ కొండ గొర్ల లింగన్న పార్టీ మండల కార్యదర్శి గారు మాట్లాడుతూ ఆదివాసులకు అండగా సిపిఎం పార్టీ ఉంటుందని ఫారెస్ట్ దౌర్జన్యాలు ఆపకపోతే ఫారెస్ట్ రేంజ్ ఆఫీసును ముట్టడి చేస్తామని హెచ్చరిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో అంబటి లక్ష్మణ్ కూకటికరి బుచ్చయ్య సిపిఎం మండల నాయకులు. ఆ గ్రామ బాధితులు మరియు రాజేందర్ ప్రకాష్ కృష్ణ రాయ శ్రీను ఆ గ్రామ ప్రజలు మరియు ఆదివాసి సంఘాల నాయకుల పాల్గొన్నారు

# శిశువుకు తల్లిపాలే అమృతం

**--సూపర్వైజర్ సాయి భవాని**

**జనసముద్రం న్యూస్ కోహెడ ఆగస్ట్ 3 :(కోహెడ ప్రసాదరావు)**




శిశువుకు తల్లిపాలే అమృతమని బాలింతలు తమ శిశువులకు పాలు తప్పకుండా ఇవ్వాల్సిందేనని మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ( ఐ సి డి ఎస్ )సూపర్వైజర్ సాయి భవాని అన్నారు.

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వింజపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం జరిగిన ప్రపంచ తల్లి వారోత్సవాల సందర్భంగా ఆమె హాజరై పై విధంగా అన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి వారంలో తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. శిశువు పుట్టిన గంటలోపు పాలు పట్టించాలని తద్వారా ఆరోగ్యపరమైన లాభాలు అధికంగా ఉంటాయని ఆమె వివరించారు. అలాగే ప్రతి గర్భిణీ బాలింతలు ఆరోగ్యకరమైన ఆహారం స్వీకరించాలని తద్వారా పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అలాగే ఆరోగ్యపరమైన సమస్యలు తల ఎత్తకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు డాక్టర్ సలహాలను పాటించాలని సూచించారు. జిల్లా కేంద్రంలో మహిళలకు ఈ విషయమై ఉచిత పరీక్షలు నిర్వహిస్తున్నందున ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది మహిళలు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

# దేవరకొండలో అక్రమ మద్యం తయారీ ముడి సరుకులతో ఇద్దరు అరెస్టు

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 3.దేవరకొండ. జిల్లా. నల్గొండ**



హైదరాబాద్ స్టేట్ టాస్క్ ఫోర్స్ పర్యవేక్షణలో ప్రొహిబిషన్ ఑ ఎక్సైజ్ శాఖ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. పదేపదే ఎక్సైజ్ చట్టాలను ఉల్లంఘిస్తున్న అలవాటుగల నేరస్తులను పట్టుకున్నారు.

కొండమల్లేపల్లి మండలం అంబోత్ తండా వద్ద విశ్వసనీయ సమాచారం మేరకు రూట్ వాచ్ నిర్వహించిన అధికారులు అక్రమంగా బెల్లం, ఇతర సామగ్రిని తరలిస్తున్న వాహనాన్ని గుర్తించారు.

ఈ కేసులో అమ్గోత్ తరుణ్ ఎస్ /ఓ బిచ్యా, ఆర్ /ఓ మెగ్యా తండా, కొండమల్లేపల్లి మండలం మరియు పాత్లవత్ లాలు ఎస్ /ఓ రెడ్యా, ఆర్ /ఓ పడమటి తండా, దేవరకొండ మండలం లను అరెస్టు చేశారు. వీరిపై గతంలోనూ ఎక్సైజ్ కేసులు నమోదై ఉన్నాయి.

.స్వాధీనం చేసుకున్న సరుకు:

- 2250 కిలోల నల్ల బెల్లం
- 250 కిలోల పటిక
- 5 లీటర్ల సారా
- 3 సెల్ ఫోన్లు
- 1 అశోక్ లేలాండ్ ఫోర్ వీలర్, రిజి. నం.టి ఎస్ 04 యూడీ 2914

ఈ మేరకు ఎక్సైజ్ చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కోర్ నెంబర్ . 289/2026 కేసు నమోదు చేసి, నిందితులను దేవరకొండ కోర్టులో హాజరుపరిచారు.

అక్రమ మద్యం తయారీ, రవాణా, నిల్వ, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రొహిబిషన్ ఑ ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది. ప్రజలు ఎవరైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం ఉంటే శాఖకు తెలియజేయాలని కోరింది

# గుడివాడ 30వ వార్డు ధనియాలపేటలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటన

- రూ.3 కోట్లతో తుది దశకు చేరుకున్న అభివృద్ధి పనులు పరిశీలన.....
- టీడీపీ డోర్ టూ డోర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాము...
- రోడ్లు,డ్రైనేజీ,తాగునీటి సమస్యలు పరిష్కరిస్తేనే అభివృద్ధి సాధ్యం....
- కూటమి ప్రభుత్వ హామీల్లో 90 శాతం పైగా అమలు: ఎమ్మెల్యే రాము
- గుడివాడ అభివృద్ధికి ప్రజల సహకారం కోరిన:ఎమ్మెల్యే

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.03.**



ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి వీధికి అభివృద్ధి కూటమి ప్రభుత్వ నినాదమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.అందరం కలిసి గుడివాడను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుకుందామని ప్రజానీకానికి ఆయన పిలుపునిచ్చారు.గుడివాడ 30వ వార్డు ధనియాలపేటలో సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విస్తృతంగా పర్యటించారు.ముందుగా ధనియాలపేటలో 3 కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 90 శాతానికి పైగా పూర్తయి తుది దశకు చేరుకున్న ధనియాలపేట మెయిన్ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని మున్సిపల్ డీఈ సతీష్ చంద్ర ఎమ్మెల్యే రాముకు వివరించారు. అనంతరం కూటమి శ్రేణులతో కలిసి వార్డులో టీడీపీ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము చేపట్టారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేసిన సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలపై ప్రచార కరపత్రాలను కూడా ఆయన ఇంటింటికి పంపిణీ చేశారు.ధనియాలపేటలో చిరకాలంగా ఉన్న రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీటి సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాముకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.ప్రధాన సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపిన ప్రజలు,అంతర్గత రహదారుల సమస్యలను కూడా వెసులుబాటును బట్టి పరిష్కరించాలని ఎమ్మెల్యే రాముకు విజ్ఞప్తి చేశారు.పర్యటనలో భాగంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజును ఎమ్మెల్యే రాము పరామర్శించి ఆరోగ్య సమాచారం అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ధనియాలపేటలో చిరకాల సమస్యలకు శాశ్వత పరిష్కారంలిచూపించడమే మన లక్ష్యంగా 3 కోట్లతో చేపట్టిన పనులు తుది దశకు చేరుకున్నాయనీ చెప్పారు.రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు – ఈ మూడు ప్రధాన సమస్యలు పరిష్కరిస్తేనే గుడివాడ అభివృద్ధి సాధ్యమవుతుందనీ,అన్నారు.అందరం కలిసి గుడివాడను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుకుందామని ,దీనికి ప్రజల సహకారం ఎంతో అవసరమని పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను 90శాతం పైగా అమలు చేస్తోందన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి వీధికి అభివృద్ధి కూటమి నినాదమని స్పష్టం చేశారు.అంతర్గత రోడ్ల సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే రాము అన్నారుమీరు చేసే ప్రతి అభివృద్ధి పనులకు మేము మద్దతుగా ఉంటాం అంటూ స్థానిక ప్రజలందరూ ఒకే మాటగా ఎమ్మెల్యే రాము వ్యాఖ్యలకు బదులిచ్చారు.ఈ పర్యటనలో టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పంచుమర్తి శ్రీనివాసరావు, రామిదేని వేణుబాబు, వంగపండు ఆదినారాయణ,దేవాది నాగేశ్వరరావు, శ్రీనివాసరావు,పమిడి సుబ్రమణ్యం, జనసేన సుభాషిని, నరేంద్ర,కోడూరు ప్రభు, పోలాసి ఉమయ్య,నాగేశ్వరరావు , మార్గాన్ని లలిత,రేలా నరేంద్ర, జే ఎస్ పి చోటు,కూటమి నాయకులు, 30వ వార్డు క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు, కూటమి నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ అభినందన సభ

**మహబూబాబాద్ జిల్లా జన సముద్ర న్యూస్ ప్రతినిధి గంగారం మండలం ఆగస్టు 3 సోమవారం.**





గంగారం మండలం లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ ధనసరి సీతక్క నూతన మండల అధ్యక్షురాలుగా ఎన్నికైన ముడిగ వీరభద్ర పోతాయా కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి శు భాకాంక్షలు తెలిపారు. మాజీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు గత ఏడు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి గొప్ప విజయాలు అందించారని అభివృద్ధిలో భాగంగా పలు సమస్యలపై మా దృష్టికి తీసుకువచ్చి ఈ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడుతూ. వారికి శాలువా కప్పి అభినందించారు. ఒకరికొకరు పార్టీ కార్యక్రమాల్లో భాగంగా చర్చించి ప్రజలకు ఉపయోగపడే పనులను ముందుండి నడిపించాలని మునుముందు ఉన్నత స్థాయిలో మీరు చేసే పనులను బట్టి అధిష్టానం పదవులను ఇస్తుందని అన్నారు. మండలంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అన్నారు. ప్రతి వితంతు మహిళలకు పింఛన్లు ఇస్తామని వీటి కోసం ఈనెల 15వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించాలని కోరారు. గంగారం ఆశ్రమ పాఠశాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభలో మంత్రివర్యులు మాట్లాడుతూ. పేదరికం గా ఉన్న సభ్యులను గుర్తించి వారిని అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా ఐకెపి ఆధ్వర్యంలో పలు రకాల అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు.ఈ అభినందన సభకు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మాజీ జెడ్పిటిసి మాజీ ఎంపీపీ కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

డాక్టర్ షఫీనాయక్



రైతులు సబ్సిడీ ద్వారా వేరుశనగ విత్తనకాయలను సద్వినియోగం చేసుకోవాలని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ షఫి నాయక్ పేర్కొన్నాడు . ఈ సందర్భంగా ఈరోజు లక్కిరెడ్డిపల్లి లోని వ్యవసాయ శాఖ రైతు సాధికారక సంస్థ ఆధ్వర్యంలో జాతీయ ఆహార నూనెల మిషన్ సౌజన్యంలో రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను ఆయన పంపిణీ చేశారు. రాష్ట్ర రవాణా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరుడు రాయచోటి టిడిపి నాయకులు లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆదేశం మేరకు రైతులు నీటి సౌకర్యం చూసుకుని వేరుశనగ పంటను సాగు చేసుకొనుట మంచిదన్నారు. ఆధార్ నెంబర్ కు, సెల్ నెంబర్ లింక్ చేయించుకోన్న వారికి సబ్సిడీ ద్వారా వేరుశనగ కాయలు, యూరియా ను కొనుగోలుకు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రత్యామ్నాయ పంటలలో భాగంగా సబ్సిడీ ద్వారా కందులను కూడా మండలాలలోని రైతుభరోసా కేంద్రాలలో పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు ఏవైనా పంటలో వేసుకుని ఉంటే వెంటనే క్రాబ్ బుకింగ్ చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు పక్కీరయ్య, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కొండూరు వెంకట్రామరాజు, మాజీ వైస్ చైర్మన్ విజయ భాస్కర్, టిడిపి నాయకులు రవి ఆచారి, తుమ్మలమల్లికార్జున, మహమ్మద్ భాష, రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనాలను తనిఖీ చేసిన అదనపు ఎస్ఐ సిహెచ్ జయలక్ష్మి

- మొగల్తూరు పోలిస్టేషన్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కు అవకాశం లేదని స్పష్టికరణ



**మొగల్తూరు, ఆగస్టు 3 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు ప్రధాన రహదారి ముత్యాలమ్మ గుడి సమీపంలో వాహనాలను మొగల్తూరు అదనపు ఎస్సై సిహెచ్ జయలక్ష్మి సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లు, రహదారులపై వాహనాలను ఆపి పత్రాలను పరిశీలించారు.

వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ (పీయూసీ) ధ్రువపత్రాలు వెంట ఉంచుకోవాలని ఎస్ఐ సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్ఐ సిహెచ్ జయలక్ష్మి ప్రజలకు సూచించారు.

# కారంపూడి ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేస్తాం.!

**-టీడీపీ యువ నాయకులు గౌతమ్ రెడ్డి**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల**





**నియోజకవర్గం, కారంపూడి, ఆగష్టు 3;**

కారంపూడి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయులు టిడిపి యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం ఉదయం కారంపూడి పట్టణంలోని 11,12 వార్డులు, సాయంత్రం చినకొదమగండ్ల, ఇనుపరాజుపల్లె,కాచవరం గ్రామాల్లో కూటమి పార్టీల శ్రేణులు నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం.., ప్రతి ఇంటికి జూలకంటి కార్యక్రమంలో గౌతమ్ ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ముందుగా ప్రచారానికి విచ్చేసిన యువ నేతకు మహిళలు హారతులతో సాదరంగా స్వాగతం పలికారు. ప్రతి ఇంటికీ వెళ్ళి.., రెండేళ్ల పాలనలో అందించిన సంక్షేమాన్ని, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరుగుతున్న అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందించారు. ఇచ్చిన ప్రతి హామీకి కూటమి ప్రభుత్వం కట్టుబడి సంక్షేమాన్ని అమలు చేస్తోందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ శ్రేణులు పంగులూరి అంజయ్య, ఉన్నం లక్ష్మీనారాయణ, గోళ్ల సురేష్ యాదవ్, కారంపూడి పట్టణ టిడిపి మాజీ కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ వలి, కారంపూడి పట్టణ టిడిపి అధ్యక్షులు శేషగిరిరావు, పంగులూరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రేగా కాంతారావుపై నమోదైన కేసులో చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి: కరకగూడెం మహిళా కాంగ్రెస్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 3 (జన సముద్రం న్యూస్):**



కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మండల మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మహిళల గౌరవాన్ని దెబ్బతీసే ఆరోపణలు ప్రజాప్రతినిధులపై రావడం ఆందోళనకరమని, చట్టం ముందు ఎవరూ అతీతులు కాదని అన్నారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నైతిక బాధ్యత వహించి రేగా కాంతారావును పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా మాజీ అధ్యక్షురాలు చందా రత్నమ్మ, కరకగూడెం సర్పంచ్ పోలేబోయిన సుజాత, చిరుమల్ల సర్పంచ్ కొమరం సుగుణ, గొల్లగూడెం సర్పంచ్ ఎల్లబోయిన ముత్తమ్మ, చొప్పాల సర్పంచ్ తొలేం సావిత్రి, మండల మహిళా నాయకురాలు పూణెం శ్యాం కుమారి, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోగాకు రైతుల సమస్యలపై ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆరా.. పరిష్కారానికి హామీ.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 3 గోపాలపురం**



పొగాకు రైతులతో సమావేశమైన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

గోపాలపురం నియోజకవర్గంలోని పోగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రస్తుత మార్కెట్ ధరలపై స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ప్రత్యేక దృష్టి సారించారు. సోమవారం ప్రకాశరావుపాలెం కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని పోగాకు రైతులతో ఆయన ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో రైతులు ప్రస్తుతం తమ పంటకు లభిస్తున్న ధరలు, ఎదురవుతున్న ఇబ్బందులు మరియు సాగు పరిస్థితులను ఎమ్మెల్యే గారికి వివరించారు. రైతుల సమస్యలను సానుకూలంగా ఆలకించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, వ్యవసాయ రంగాన్ని మరియు రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# బైక్ మెకానిక్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కీసర డివిజన్ 1,అధ్యక్షురాలు స్వప్న విజయ్ రెడ్డీ..

**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**



ఈరోజు కీసర డివిజన్ -1 పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన "ఏ టు జెడ్ బైక్ మెకానిక్ షాప్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కీసర డివిజన్-1 కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ శ్రీ రామిడి స్వప్న విజయ్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ శ్రీమతి నాయకపు మాధురి వెంకటేష్ మరియు మైనారిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# కోనేటి లచ్చుమామ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు.



కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలంలో రాఘయిపల్లి గ్రామానికి చెందిన కోనేటి లచ్చుమామ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మాజీ మీూ శ్రీ.గుర్కా జైపాల్ యాదవ్ గారు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు,మృతురాలి కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సాయాన్ని అందజేసి, కుటుంబానికి తన వంతు అండగా నిలిచారు. కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచిస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు.

# మాదినేని సుబ్బారెడ్డి మృతదేహానికి నివాళు లర్పించిన యనమల మదన్



**లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగస్టు 3**

లక్కిరెడ్డిపల్లి మండలం దప్పేపల్లి గ్రామం గల్లావాండ్లపల్లికి చెందిన టిడిపి కార్యకర్త మాదినేని సుబ్బారెడ్డి గారు (48) కరెంట్ షాక్ తో మృతి చెందిన విషయం తెలుసుకొని అంత్యక్రియల్లో పాల్గొని నివాళి అర్పించిన టీడీపీ మండల అధ్యక్షులు యనమల మదన్ మోహన్ , అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశాడు వారి కుటుంబనికి పార్టీ మరియు మంత్రి రాంప్రసాద్ రెడ్డి అండగా ఉంటారని పేర్కొన్నాడు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కేశవయ్య, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్,మండ్ల రామాంజనేయులు, యోగాంజనేయులు,మురికినాటి వెంకట రమణ, పెండెం రామాంజనేయులు, ఆనంద్,దొండ్ల వెంకటేశు,టిడిపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు ఉన్నారు

## ఆగస్టు 4 -- నాగార్జునసాగర్ డ్యాం కాలువలు జాతికి అంకితం చేసిన చారిత్రక దినం

జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి నాగార్జునసాగర్, ఆగస్టు 3



భారతదేశంలోనే అతిపెద్ద నీటిపారుదల ప్రాజెక్టులలో ఒకటైన నాగార్జునసాగర్ ప్రాజెక్టు చరిత్రలో ఆగస్టు 4 ఒక చిరస్మరణీయమైన రోజు. ఈ రోజున నాగార్జునసాగర్ కుడి, ఎడమ ప్రధాన కాలువలను జాతికి అంకితం చేయడం ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే మహత్తర యుగానికి శ్రీకారం చుట్టబడింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం స్వాతంత్ర్యానంతర భారతదేశ అభివృద్ధికి ప్రతీకగా నిలిచింది. ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని విస్తారమైన వ్యవసాయ భూములకు సాగునీరు చేరి రైతుల జీవితాల్లో వెలుగులు నింపింది.

ఈ కాలువల ద్వారా:

- లక్షలాది ఎకరాలకు సాగునీటి సౌకర్యం లభించింది.
- తాగునీటి అవసరాలు తీరాయి.
- జలవిద్యుత్ ఉత్పత్తికి ఊతం లభించింది.
- వ్యవసాయ ఉత్పత్తి గణనీయంగా పెరిగి రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడింది.
- నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాల అభివృద్ధికి కొత్త దిశ లభించింది.

నాగార్జునసాగర్ కుడి కాలువ ప్రధానంగా పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు ప్రయోజనం చేకూర్చగా, ఎడమ కాలువ నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం తదితర ప్రాంతాల్లో వ్యవసాయానికి జీవనాధారంగా నిలిచింది.

నాగార్జునసాగర్ కేవలం ఒక ఆనకట్ట మాత్రమే కాదు; అది రైతుల ఆశలకు ప్రతీక, దేశ అభివృద్ధికి చిహ్నం, జలవనరుల సమర్థ వినియోగానికి ఆదర్శంగా నిలిచిన మహత్తర ప్రాజెక్టు.

ఆగస్టు 4 సందర్భంగా నాగార్జునసాగర్ కాలువలు జాతికి అంకితం చేయబడిన ఆ చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ, ఈ మహోన్నత ప్రాజెక్టు రూపకర్తలకు, ఇంజినీర్లకు, కార్మికులకు, రైతులకు కృతజ్ఞతలు తెలుపుకుందాం.

# ఇంటింటికీ చేరిన రెండేళ్ల నమ్మకం

### ప్రజల్లో విశ్వాసం పెంచుతున్న డోర్ టు డోర్ ప్రచారం



నరసాపురం ఆగష్టు 03 జనసముద్రం ప్రతినిధి

నియోజకవర్గంలో నరసాపురం పట్టణం 13, 14 వార్డుల్లో "రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే విస్తృత డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారులు ఎం.ఏ. షరీఫ్ ముఖ్య అతిథిగా హాజరై, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరుతున్నాయని తెలిపారు. అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నరసాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు మాట్లాడుతూ, గత రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచాయని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించడం, వారి అభిప్రాయాలను తెలుసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

ప్రజలు ఈ డోర్ టు డోర్ ప్రచారానికి విశేష స్పందన వ్యక్తం చేయడంతో పాటు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు మరింత చేరువై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, పాలూరి బాబ్జి రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి మోకా శ్రీను, మౌలాలి ఖాన్, తాడివాడ రమేష్, షాజహాన్ బషీర్ స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు వార్డుల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంట బీమా తప్పనిసరిగా చేయించుకోవాలి




జనసముద్రం న్యూస్ మచిలీపట్నం నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.03.

నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేయాలి : జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

నీటి లభ్యతపై అనిశ్చిత పరిస్థితులు ఉన్న నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేపట్టాలని, ప్రతి రైతు తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి సూచించారు.

సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్ నుంచి రైతులను ఉద్దేశించి వీడియో సందేశం విడుదల చేసిన కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదైందని, కాలువల ద్వారా నీటి సరఫరా కూడా పరిమితంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రబీ పంటల సాగుపై రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట దిగుబడి తగ్గే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది పంట బీమా అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు పంట బీమా చేయించుకోవడం ద్వారా నష్టాల నుంచి ఆర్థిక రక్షణ పొందవచ్చని చెప్పారు.

పంట రుణాలు తీసుకునే రైతులు సంబంధిత బ్యాంకుల ద్వారా, ఇతర రైతులు గ్రామ, వార్డు సచివాలయాలు లేదా సహకార సంఘాల ద్వారా పంట బీమా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలని, తద్వారా ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలను ఎదుర్కొనే భరోసా పొందాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ప్రజల ఫిర్యాదుతో కాలువ సమస్యకు పరిష్కారం

### ఎంపీడీవో ఖాసింపీరా, పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామి చొరవ

అర్ధవీడు ఆగస్టు 3 (జన సముద్రం న్యూస్)





అర్ధవీడు మండలంలోని అర్ధవీడు గ్రామంలో గత కొన్ని రోజులుగా కాలువలు మూసుకుపోవడంతో మురుగునీరు నిలిచి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై గ్రామానికి చెందిన పలువురు స్థానికులు కలిసి మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) షేక్ ఖాసింపీరాకు ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదుపై వెంటనే స్పందించిన ఎంపీడీవో ఖాసింపీరా, పంచాయతీ కార్యదర్శి కె. నారాయణస్వామితో కలిసి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేసి కాలువలను శుభ్రం చేయించి, మురుగునీటి ప్రవాహం సజావుగా జరిగేలా చర్యలు చేపట్టించారు.

దీంతో కాలువ సమస్యకు పరిష్కారం లభించి గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారం చూపిన ఎంపీడీవో షేక్ ఖాసింపీరా, పంచాయతీ కార్యదర్శి కె. నారాయణస్వామికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకు ఉద్యమం ఉధృతం.

### అర్హులందరికీ ఇంటి స్థలం, హెల్త్ కార్డుల కోసం పోరాటం.

### అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు.. అన్ని నియోజకవర్గాల్లో కమిటీల ఏర్పాటు.




అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు అందే వరకు నిరంతర పోరాటం కొనసాగించాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) సంగారెడ్డి జిల్లా శాఖ నిర్ణయించింది. జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అధ్యక్షతన సోమవారం సదాశివపేటలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ తొలి సమావేశంలో పలు కీలక తీర్మానాలు చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. పైసల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు, యూనియన్ భవనం ఏర్పాటు అంశాలపై అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి వినతిపత్రాలుసమర్పించాలనినిర్ణయించారు. అలాగే సంగారెడ్డి, జహీరాబాద్, సదాశివపేట, నారాయణఖేడ్, జోగిపేట, పటాన్‌చెరునియోజక వర్గాల్లో యూనియన్ కమిటీలను ఏర్పాటు చేయాలని, హత్నూరులో కూడా త్వరలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లుప్రకటించారు. జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, మిగిలిన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని సమావేశం డిమాండ్ చేసింది. కేబుల్ టీవీ జర్నలిస్టులకు ఒక యూనిట్ అక్రిడేషన్ కార్డు తక్షణమే మంజూరు చేయాలని కోరింది. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. పైసల్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి ప్రతి సభ్యుడు కృషి చేయాలని, క్రమశిక్షణతో పనిచేస్తూ ఐక్యతను కాపాడాలని సూచించారు. "మన ఐక్యతే మన బలం" అని అన్నారు. జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఐక్య ఉద్యమాల ద్వారానే జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జిల్లా మహాసభ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. అనిల్ కుమార్ మాట్లాడుతూ కష్టపడితే గుర్తింపు తప్పక వస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి అన్వర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు ఆసిఫ్, ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, కోశాధికారి శ్రీధర్ జైన్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు సిద్ధిక్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చౌహాన్, ఉపాధ్యక్షుడు నజీర్, కోశాధికారి లక్ష్మణ్, రాష్ట్ర నాయకుడు బాసిత్, ఐజేయూ సభ్యుడు సిద్ధన్న పాటిల్, సదాశివపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హాజీ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, మతీన్, సత్యనారాయణ రెడ్డి, కిషోర్ మల్లేశం, సంయుక్త కార్యదర్శులు ఉల్లిగడ్డల శివకుమార్, శ్రీనివాస్ రెడ్డి, సుమన్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు విల్సన్, ఆంజనేయులు, ఉల్వల రాజు, జర్నలిస్టులు నరేష్, విశ్వనాథ్, జయరాములు, లింగం, జహీరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మీనాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



మొగల్తూరు ఆగస్టు 3 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

మొగల్తూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో సీడీపీఓ బి ఊర్మిళ ఆదేశాలు ప్రకారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ఆగష్టు 1 నుండి 7 వరకు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా సోమవారం మొగల్తూరు ఎంపీడీఓ కార్యాలయం ప్రజా సమస్యల వేదిక నందు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమంనకు హాజరైన అధికారులకు, లబ్దిదారులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడం వల్ల 6 నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి అందరికి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమం నందు ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి, తహసిల్దార్ ఫరూక్, ఎంఈఓ ఉన్నమట్ల శామ్యూల్ జాన్, పంచాయతీరాజ్ ఏ.ఈ. అరటికట్ల వెంకటేశ్వరరావు, వెలుగు సి.సి. కే సత్యనారాయణ,ఇతర అధికారులు లబ్ధిదారులు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ పి. విజయకుమారి తల్లిపాల వారోత్సవాలు ప్రాముఖ్యతను వివరించారు.

# ఐఐటీ హైదరాబాద్‌లో 'అనుగ్యాన్' ప్రారంభం






### భారతదేశపు తొలి పరిశ్రమ--విద్యాసంస్థల భాగస్వామ్య అణు సాంకేతిక శిక్షణ కార్యక్రమం

భారతీయ సాంకేతిక విద్యాసంస్థ హైదరాబాద్ (ఐఐటీ-హైదరాబాద్) మరియు క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (CEEPL) సంయుక్తంగా భారతదేశపు తొలి పరిశ్రమ--విద్యాసంస్థల భాగస్వామ్యఅణుసాంకేతిక శిక్షణకార్యక్రమమైనలి'అనుగ్యాన్ -- న్యూక్లియర్ టెక్నాలజీ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ (NTOP)'ను సోమవారంప్రారంభించాయి. దేశంలో వేగంగా విస్తరిస్తున్న పౌర అణుశక్తి రంగానికిఅవసరమైననైపుణ్యవంతులైన ఇంజినీర్లను తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. మూడు నెలల పూర్తిస్థాయి రెసిడెన్షియల్ కోర్సుగా రూపొందించిన ఈ కార్యక్రమంలో రియాక్టర్ ఫిజిక్స్, థర్మల్ హైడ్రాలిక్స్, రేడియేషన్ షీల్డింగ్, స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు (SMRs), అణు భద్రత, క్వాలిటీ అష్యూరెన్స్, ఇంజినీరింగ్ డిజైన్, అటామిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డు (AERB) నిబంధనల అనుసరణ, సిమ్యులేటర్ ఆధారిత శిక్షణ వంటి అంశాలనుబోధించనున్నారు. భారత ప్రభుత్వం 2047 నాటికి దేశ అణుశక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రస్తుతం ఉన్న సుమారు 8.8 గిగావాట్ల (GWe) నుంచి **100 గిగావాట్ల (GWe)*Å£ పెంచాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న నేపథ్యంలో, ఆ అవసరాలకు అనుగుణంగా విధుల్లో వెంటనే చేరగల నిపుణులను తయారు చేయడానికి ఈ కార్యక్రమాన్నిరూపొందించారు. ఈ కోర్సు ద్వారా ఇంజినీరింగ్ పట్టభద్రులు, ఉద్యోగంలో ఉన్న నిపుణులు, ప్రభుత్వ రంగ సంస్థల అధికారులు, ఈపీసీ సంస్థలు, పారిశ్రామిక పరికరాల తయారీదారులు అణుశక్తి రంగానికి అవసరమైన ప్రత్యేక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. కోర్సు విజయవంతంగా పూర్తి చేసిన వారికి ఐఐటీ హైదరాబాద్, క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ సంయుక్త ధ్రువీకరణ పత్రాన్ని అందజేయనున్నారు. ఈ సందర్భంగా ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ, దేశ స్వచ్ఛ ఇంధన లక్ష్యాల సాధనలో నైపుణ్య మానవ వనరుల తయారీ అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యా నైపుణ్యాన్ని పరిశ్రమ అనుభవంతో సమన్వయం చేస్తూ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఇంజినీర్లను తీర్చిదిద్దడమే 'అనుగ్యాన్' లక్ష్యమని తెలిపారు. క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ న్యూక్లియర్ విభాగం అధ్యక్షుడు కమోడోర్ (రిటైర్డ్) ఆర్.డి. మానే మాట్లాడుతూ, అణుశక్తి రంగంలో నాణ్యత ప్రమాణాలు, నియంత్రణ నిబంధనల అనుసరణ, ఆధునిక ఇంజినీరింగ్ నైపుణ్యాలకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు, తేలియాడే అణు విద్యుత్ కేంద్రాల వంటి భవిష్యత్ సాంకేతికతలకు సిద్ధమైన ఇంజినీర్లను తయారు చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమనితెలిపారు. ఫ్రాన్స్‌లో జరిగిన భారత్ ఇన్నోవేట్--2026 సందర్భంగా ఐఐటీ హైదరాబాద్, డస్సాల్ట్ సిస్టమ్స్, క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ఆధారంగా సెంటర్ ఆఫ్ డిజైన్ ఎక్సలెన్స్ ఇన్ న్యూక్లియర్ ఇంజినీరింగ్ (CODENE) స్థాపనకు కూడా ఈ కార్యక్రమం బాటలువేస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమల నుంచి ఎంపికైన అభ్యర్థులతో 'అనుగ్యాన్' తొలి బ్యాచ్ ఆగస్టు 3న ప్రారంభమైంది. ఈ కార్యక్రమం భారత అణుశక్తి రంగానికి స్వదేశీ నైపుణ్య మానవ వనరులను అందించడంలో, దేశ ఇంధన భద్రత, సాంకేతిక స్వావలంబన, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధనలో కీలక పాత్ర పోషించనుంది.

## చిన్న వెంకన్న హుండీ ఆదాయం రూ. 2.81 కోట్లు.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 3 ద్వారకాతిరుమల ప్రతినిధి.



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం అధిక మొత్తంలో లభించింది. హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు ప్రమోద కళ్యాణ మండపంలో అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు నడుమ ఆలయ అధికారులు హుండీలను గురువారం తెరిచి లెక్కించారు. గడిచిన 25 రోజులకు రూ.2,81,82,065/- బంగారం 0.242 గ్రాములు, వెండి 3.330 కేజీలు శ్రీవారి కానుకలుగా వచ్చాయన్నారు. చెల్లని పాత రూ. 2,000(8 నోట్లు)పాత రూ.500 (12నోట్లు) చెల్లని రూ. 22,000/- నోట్లతో పాటు 19 పలు విదేశీ కరెన్సీలు వచ్చాయని ఈవో వెంద్ర త్రినాథరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ సురేష్ నాయుడు , ట్రస్ట్ బోర్డ్ సభ్యులు చింతమనేని హనుమంతరావు, ఎం శ్రీనివాస్ రావు, సిహెచ్ శివకృష్ణ , ఏఈవోలు, సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది , ద్వారకాతిరుమల ఎస్సై టి.సుధీర్, పోలీస్ సిబ్బంది,సేవాదళం తదితరులు పాల్గొన్నారు.

## రెప్ప చాటున మాటు వేస్తున్న ప్రమాదాలు




- తృటిలో తప్పిన పెను ప్రమాదం
- నరసాపురంరుస్తుంబాద జాతీయ రహదారి 216పై ఘటన

నరసాపురం, ఆగస్టు 3 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

నరసాపురంరుస్తుంబాద జాతీయ రహదారి 216పై సోమవారం పెను ప్రమాదం తృటిలో తప్పింది. భారీ కంటైనర్ లారీ అదుపు తప్పి రహదారి పక్కకు దూసుకెళ్లడంతో అక్కడున్న గార్డు రైలింగ్‌ను ఢీకొట్టి నిలిచిపోయింది. ప్రమాద సమయంలో ఎదురుగా వాహనాలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు, జాతీయ రహదారి సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించారు. క్రేన్ సహాయంతో దెబ్బతిన్న లారీని రహదారి నుంచి తొలగించే చర్యలు చేపట్టారు. ఈ కారణంగా కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, లారీ వేగంగా వస్తుండగా రెప్పపాటులో అదుపు తప్పడంతో రహదారి పక్కకు వెళ్లి గార్డు రైలింగ్‌ను ఢీకొట్టిందని తెలిపారు. రైలింగ్ ఉండడంవల్ల ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం అందరినీ ఊపిరి పీల్చుకునేలా చేసింది. రైలింగ్ లేకపోయుంటే లారీ నేరుగా ప్రధాన పంట కాలంలోకి దూసుకెళ్లి ఉండేదని స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనతో జాతీయ రహదారి 216పై ప్రయాణించే వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా భారీ వాహనాల డ్రైవర్లు వేగ నియంత్రణ పాటిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

నెల్లూరు, ఆగస్టు 3, జనసముద్రం జిల్లా ప్రతినిధి.




నెల్లూరు కల్లుగీత కార్మికుల పిల్లలు ఉన్నత చదువులు చదివి అత్యున్నత స్థానానికి చేరుకోవాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ తిరగబట్టిన శ్రీనివాసరావు గౌడ్ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా గౌడ కల్లుగీత పారిశ్రామికుల సంఘం, గౌడ సేవా సమితి ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని స్థానిక టౌన్ హాల్లో 160 మంది గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలలో భాగంగా 5వేల రూపాయల నగదు తో పాటు విద్యాసామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో కల్లుగీత కార్మికులు వెనకబడి ఉన్నారని, ఒక విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు , గౌరవం సాధ్యమన్నారు. కళ్ళు గీత కార్మికులు తమ పిల్లలను పదవ తరగతితో ఆపివేయకుండా ఉన్నత చదువులు చదివించాలని, దివంగత కోసూరు గోవిందయ్య ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం మహారాష్ట్ర నేషనల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆఫ్ లా అండ్ డీన్ అన్నం సుబ్రమణ్యం, డిపిఓ అనుపమ రిటైర్డ్ ఏఎస్పీ వాకా రాంబాబు మాట్లాడుతూ గౌడ విద్యార్థులను ప్రోత్సహించడమే ధ్యేయంగా దివంగత కోసూరు గోవిందయ్య ప్రతి ఏటా గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేయడం అభినందనీయమన్నారు. అదే బాటలో నేడు ఆయన కుమారుడు కోసూరు రాజశేఖర్ నడుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ బి మాధవులు, డిపార్ట్మెంట్ ఆఫ్ రేడియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంపులూరు కుసుమ, ప్రభుత్వ వైద్యశాల జనరల్ ల్యాప్రో స్కోపింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్ వెంకటా చలపతి గౌడ్, ఎన్.బి.కె.ఆర్ ప్రొఫెసర్ లావణ్య, ట్రస్ట్ కార్య నిర్వహణ అధ్యక్షుడు కోసూరు రాజశేఖర్, అధ్యక్షుడు తోట ప్రభాకర్ గౌడ్ నడవడి ముత్యం గౌడ్, , ఉప్పాల రామకృష్ణయ్య, గౌడ్, తాతా రవణయ్య గౌడ్, తాత సుబ్బారావు, తాళ్ల రాజా, మోర్ల వెంకటేశ్వర్లు ఆళ్లపాక రవి, కోసూరు చిన్న గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన డిహెచ్పిఎస్ జిల్లా సమితి




ఎల్కతుర్తి ఆగస్టు 3(జనసముద్రం)

దళితులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిహెచ్పిఎస్ (దళిత హక్కుల పోరాట సమితి) హనుమకొండ జిల్లా సమితి డిమాండ్ చేసింది. రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ హాజరై మాట్లాడుతూ, దళితుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రకటించిన హామీలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని కోరారు.డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి నిమ్మల మనోహర్, జిల్లా అధ్యక్షుడు రాజారపత్నం మాట్లాడుతూ, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన దళిత సంక్షేమ హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ముఖ్యంగా "అంబేద్కర్ అభయహస్తం" పథకం కింద ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించినప్పటికీ, ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నా ఆ పథకంపై ఎలాంటి పురోగతి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. దళితుల రక్షణ, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని, ఎన్నికల హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో డిహెచ్పిఎస్ నాయకులు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాంకీపూర్ ఉప ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ గెలుపు

### అభినందనలు తెలియజేసిన నవులూరి శివారెడ్డి



ప్రశాంత్ కిషోర్
రాజకీయ వ్యూహకర్త, బాంకీపూర్ ఎమ్మెల్యే(జన్ సూరాజ్ పార్టీ).



నవులూరి శివారెడ్డి,
ఏపీ అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,
మాచర్ల నియోజకవర్గం, ఆగష్టు 3 :

సోమవారం వెలువడిన బీహార్ ఉప ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ విజయం సాధించారు. బాంకీపూర్ నుండి పోటీ చేసిన ఆయన అత్యధిక మెజారిటీ ఓట్లతో గెలుపొంది రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి ప్రశాంత్ కిషోర్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ.. భారతీయ ఎన్నికల వ్యూహకర్త, రాజకీయ వేత్త, జన్ సూరాజ్ పార్టీ కి చెందిన ప్రశాంత్ కిషోర్ బీహార్ రాష్ట్రం లోని బీజేపీ కంచుకోట అయిన బాంకీపూర్ నుండి పోటీచేసి విజయం సాధించటం అనేది నిజంగా గర్వించదగ్గ విషయం అన్నారు. ఆయన పాలనలో బాంకీపూర్ మరింత అభివృద్ధి చెందాలని శివారెడ్డి ఆకాంక్షించారు.

## వైసిపి భూ కబ్జా కోరులను కఠినంగా శిక్షించాలి

- తనపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం ఆన్లైన్ తప్పిదమే
- ఆన్ లైన్ పొరపాటును అధికారులు సరి చేశారు :
- పల్నాడు జిల్లా తెలుగు యువత కార్యదర్శి రామిశెట్టి సైదారావు



జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 03

విజయపురిసౌత్: మాచర్ల మండలంలోని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసి అక్రమ రిజిస్ట్రేషన్ లతో కోట్లాది రూపాయలకు అమ్ముకున్న భూ కబ్జా కోరులపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా తెలుగు యువత కార్యదర్శి రామిశెట్టి సైదారావు అన్నారు.సోమవారం తాళ్లపల్లి గ్రామంలో విలేకరులతో మాట్లాడారు.ఇటీవల తాళ్లపల్లి గ్రామంలో జరిగిన రీ సర్వేలో టెక్నికల్ సమస్యతో ఆన్ లైన్ లో తన పేరుపై వేరొక భూమి చూపించడం జరిగిందన్నారు.అనంతరం రెవిన్యూ అధికారులు తప్పును సరి చేశారన్నారు.దీన్ని అదునుగా తీసుకున్న వైసీపీ సైకోలు తనపై భూ కబ్జా నిందలు మోపి నానా యాగీ చేశారన్నారు.తాను నిజాయితీగా పొరపాటును సరిచేసుకున్నానని గతంలోనే వైసిపి నేతలు కబ్జా చేసిన వందలాది ఎకరాల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. ఎత్తిపోతలకు వెళ్లే మార్గంలో వైసీపీ నేత జింకల వెంకటేశ్వర్లు సర్వే నెం.66,65 ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమ రిజిస్ట్రేషన్ తో 4 కోట్లకు అమ్ముకున్న ప్రభుత్వ భూమిని, విజయపురిసౌత్ లోని గ్లోరి క్రైస్ట్ చర్చ్ ఎదురు పిన్నెల్లి అనుచరుడు బూడిద శ్రీను రూ.2 కోట్ల ఇరిగేషన్ భూమిలో ప్లాట్ లు వేసి అమ్మిన స్థలాన్ని , అలాగే సాగర్ ఎయిర్ పోర్ట్ వద్ద మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి నేతృత్వంలో చదును చేసి కొట్టేయాలనుకున్న 200 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీన పరచుకొని భూ కబ్జా కోరులపై కేసులు నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు సుధాకర్ రెడ్డి,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యం ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ కర్తవ్యం

### నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

నెల్లూరు, ఆగస్టు 3, జనసముద్రం జిల్లా ప్రతినిధి.



వింజమూరు మండలం, బొమ్మరాజుచెరువులోగల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో జలదంకి మండలం చిన్నక్రాక పంచాయతీకి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, నాయకులు,కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, గ్రామస్థాయిలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం, ప్రజలకు మరింత చేరువగా పనిచేయడం వంటి పలు కీలక అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.
ముఖ్యంగా చిన్నక్రాక పంచాయతీ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రజల అవసరాలు తదితర అంశాలను నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నాయకులు, కార్యకర్తలతో చర్చించి పలు సూచనలు చేశారు.
అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ అనుసరించాల్సిన విధివిధానాలు, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత పటిష్ఠం చేయడం, ప్రతి కార్యకర్తను భాగస్వామ్యం చేస్తూ ఐక్యంగా ముందుకు సాగడం వంటి అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, పార్టీకి నాయకులు, కార్యకర్తలే ప్రధాన బలమని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు వ్యక్తిగత విభేదాలకు తావులేకుండా పరస్పర సమన్వయం, ఐక్యతతో పనిచేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూఅందుబాటులో ఉండాలని సూచించారు.
గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు.
ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు చేరేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.
ప్రజల విశ్వాసమే మన బలం, ప్రజాసేవే మన లక్ష్యం అనే భావనతో ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలతో నిత్యం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి ముందుండాలని తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికుల పిఎఫ్, ఈఎస్ఐ బకాయిలు వెంటనే జమ చేయాలి.

### కమిషనర్ ని కోరిన కీసర మండల సమాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్..

కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా,
జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డి :




కీసర సర్కిల్-1, కీసర డివిజన్-1 పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల జీతాల నుండి గత రెండు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ నుండి దమ్మాయిగూడ పురపాలక సంఘం లో మర్జ్ చేసినప్పుడుఈఎస్ఐ,పిఎఫ్‌డిడెడక్షన్లుజరుగుతున్నప్పటికీ, ఆ మొత్తాలు వారి ఖాతాల్లో జమ కాలేదన్న అంశంపై తక్షణ విచారణ, కార్మికుల హక్కులకు సంబంధించిన ఈ బకాయిలను వెంటనే వారి అకౌంట్లలో జమ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.
అదేవిధంగా,పారిశుద్ధ్య కార్మికులకు పిఎఫ్,ఈఎస్ఐ, క్లెయిమ్ విధానాలు, ఆసుపత్రి సేవలు, అవసరమైన దస్తావేజులు, లాభాల వినియోగం వంటి అంశాలపై పూర్తి అవగాహన లేదు. కాబట్టి సంబంధిత అధికారులు, స్థానిక ఆరోగ్య అధికారులు లేదా ఈఎస్ఐ ప్రతినిధులతో అవగాహన శిబిరం నిర్వహించి, కార్మికులకు స్పష్టమైన మార్గదర్శకత ఇవ్వాలి. తెలంగాణ కోడ్ ఆన్ వేజెస్ రూల్స్, 2021 ప్రకారం ప్రతి ఉద్యోగికి వారానికి ఒక రోజు విశ్రాంతి ఇవ్వాల్సిన నిబంధన ఉంది కాబట్టి పారిశుద్ధ్య కార్మికులకు కూడా వారానికి కనీసం ఒక రోజు సెలవు తప్పనిసరిగా అమలు చేయాలని,పని ఒత్తిడి తగ్గి, ఆరోగ్యం మరియు కుటుంబ జీవితం పరిరక్షణ పొందేలా ఈ నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని సామజిక కార్యకర్త తుడుం శ్రీనివాస్ కోరారు.

## ఆక్వా రైతులతో ప్రత్యేక సమావేశం మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

నెల్లూరు, ఆగస్టు 3, జనసముద్రం జిల్లా ప్రతినిధి.



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా పాలన అందించడంలో విఫలమైందని ప్రస్తుత పాలనలో దోపిడి పరిపాలన గా మారిందని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. తోటపల్లి గూడూరు మండలం ఈదురు పంచాయతీ పరిధిలోని ఆక్వా రైతులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తీవ్ర సంక్షోభంలో ఆక్వా రంగం ఉన్నదని అన్నారు. ఆక్వా రైతులు ప్రస్తుతం పడుతున్న కష్టాలు వర్ణనా తీతమని ప్రభుత్వం వారిని అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గిట్టుబాటు దాని ధరలు రొయ్యల కు మార్కెట్లో సరైన గిట్టుబాటు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఫీడు, సీడ్ దోపిడీ రోజుకో రకమైన ధరలు మారుస్తూ రైతులను కోలుకోలేని దెబ్బ తీస్తున్నాయని అన్నారు. హ్యాచరీ లు నాణ్యమైన సీడు అందించకుండా రైతుల పొట్ట కొడుతున్నాయ ని మండిపడ్డారు. రైతులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తుందని అన్నారు. ఆక్వా రైతులకు గాని సాధారణ వ్యవసాయ రైతులకు గాని వ్యవసాయం చేయడం చంద్రబాబుకు ఇష్టం ఉండదని విమర్శించారు. సబ్సిడీ ధరకు విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చి రకరకాల నిబంధనల పేరుతో దానికి తూట్లు పొడిచారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి రైతులకు అండగా ఉండాలని డిమాండ్ చేశారు. స్పందించని పక్షంలో వైయస్సా ర్సీపి తరపున భారీ స్థాయిలో ఆందోళన చేపడతామని అన్నారు.ఈ సమావేశంలో వైయస్సార్సీ పి రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్ రెడ్డి, టంగుటూరు పద్మనాభరెడ్డి, కావలి రెడ్డి రంగారెడ్డి, కావలి రెడ్డి హరిచంద్ర రెడ్డి, ఎంపీటీసీ శేషమ్మ, కాల్తి రెడ్డి సుబ్బారావు, వైసీపీ మండల అధ్యక్షుడు ఉప్పల శంకరయ్య గౌడ్, స్థానిక నేతలు, కార్యకర్తలు, ఆక్వా రైతులు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్ — ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136



జూలకంటి బ్రహ్మానందరెడ్డి,
మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు.

# ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేటి పర్యటన వివరాలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, ఆగష్టు 3;**
మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు అనగా 4.7.2026 అనగా మంగళవారం ఉదయం 10 గంటలకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని మండాది గ్రామంలో ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారం కార్యక్రమం లో పాల్గొంటున్నారు. అనంతరం ఉదయం 11 గంటలకు మండాది గ్రామ రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొంటారని శాసన సభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.

# అభివృద్ధి సీఎం చంద్రబాబు తోనే సాధ్యం: బొల్లా వెంకటేశ్వర్లు

## ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న నేతలు



**జన సముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03**
విజయపురిసౌత్: రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబు తోనే సాధ్యమని టీడీపీ విజయపురిసౌత్ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం విజయపురిసౌత్ లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్నారు.టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి రెండేళ్ల కూటమి పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని స్థానికులకు వివరించారు.అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలో మాచర్ల నియోజకవర్గం లో అన్ని గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మత్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు,బొబ్బిలి చంద్రశేఖర్,గంటా ధనుంజయ రావు,రావుల శ్రీను,పురాణం శ్రీను,అన్వర్,బాషా,పాండు, పాత్లావత్ శ్రీను నాయక్,రవీందర్,రమేష్ నాయుడు, యాకోబు, యేసు,సలాం,జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 03**
పేద ప్రజల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. సోమవారం స్థానిక కోదండ రామాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధరలో అందించేందుకు రైతు బజార్లు, గుర్తించిన రైస్ మిల్లుల ద్వారా ఏర్పాటు చేసిన ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి, తన చేతుల మీదిగా ప్రజలకు బియ్యాన్ని అందజేశారు.
ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.., మార్కెట్లో బియ్యం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో బీపీటీ స్టీమ్ రైస్ రూ. 52,బీపీటీ రా రైస్ రూ. 50 ధరలకు ప్రజలకు ప్రభుత్వం అందజేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సంక్షేమాన్ని, అభివృద్ధిని సమతాటిపై నడిపిస్తున్నారని వివరించారు.
ఈ కార్యక్రమంలో రెవిన్యూ సీఎస్డీటీ బాషా, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మధుసూదన్ యాదవ్, కూటమి పార్టీల నాయకులు యాంగటి మల్లికార్జునరావు, మద్దిగపు వెంకటరామిరెడ్డి, యెనుముల కేశవరెడ్డి, కజ్జం సైదయ్య, యలమంద, కంభంపాటి అనిల్ కుమార్, సంభోజు వేణు, పులుసు రఘు, ఓర్సు కాంతి కుమార్, చంటి, గణేష్, అన్వర్, గరిణే శ్రీను, పినిశెట్టి కృష్ణ మాదినేటి శాంతి, వేముల మంగమ్మ, నాగమణి, అనురాధ, దుర్గా, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# అంతాడలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో 21 వినతులు స్వీకరణ



**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.తేది జూలై 3**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం అంతాడ గ్రామంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 21 వినతులు స్వీకరించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి అత్యధికంగా 8 ఫిర్యాదులు అందగా, ఆర్‌డబ్ల్యూఎస్ (గ్రామీణ నీటి సరఫరా) శాఖకు 5, వ్యవసాయ శాఖకు 3, పంచాయతీరాజ్ జూనియర్ ఇంజనీర్ (పీఆర్ జేఈ) పరిధిలో 2, ఐసీడీఎస్‌కు 2, ఆరోగ్య శాఖకు 1 వినతి అందింది. కార్యక్రమంలో అధికారులు ప్రజలు తెలిపిన సమస్యలను శ్రద్ధగా విని, శాఖల వారీగా సంబంధిత అధికారులకు పంపించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను నిర్దిష్ట గడువులో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 'వికసిత భారతం కోసం వ్యసన రహిత యువత' కార్యక్రమం




**జిల్లాఇంచార్జి జనసముద్రం న్యూస్.తేదిజూలై 3**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో "వికసిత భారతం కోసం వ్యసన రహిత యువత (నష ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ )" కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.
ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు యువత ఆరోగ్యానికి, కుటుంబానికి, సమాజానికి తీవ్ర హానికరమని పేర్కొన్నారు.
విద్యార్థినులు వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. వెంకటలక్ష్మి మాట్లాడుతూ వ్యసనాలకు దూరంగా ఉండటం ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యత అని తెలిపారు.
మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, మాదకద్రవ్యాల నిర్మూలనకు మద్దతుగా వ్యతిరేక సంతకాల సేకరణ చేపట్టారు.

# అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

## వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించండి:-జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా







**నెల్లూరు, ఆగస్టు 03: జన సముద్రం జిల్లా ప్రతినిధి**
జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి తమ సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశతో వచ్చే అర్జీదారుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లాతో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయకుమార్, డిప్యూటీ కలెక్టర్లు వంశీకృష్ణ, కేశవర్ధన రెడ్డి, మెప్మా పీడి కిరణ్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగశేఖర్ తదితరులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారణ నిర్వహించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీ-ఓపెనింగ్‌కు ఆస్కారం లేకుండా నాణ్యతతో సమస్యలను పరిష్కరించాలని సూచించారు.
వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి మానవతాదృక్పథంతో పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు.
జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ను అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాలు, పౌర సేవా కేంద్రాల్లో తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. ఫిర్యాదుదారులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ సమస్యల పరిష్కారంపై ఫీడ్‌బ్యాక్ అందించేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి అందే ఫీడ్‌బ్యాక్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించి సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు.
పీజీఆర్ఎస్‌కు వచ్చే అర్జీదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రత్యేక క్యూ లైన్లు, తాగునీటి సదుపాయం, ఉచిత భోజన ఏర్పాట్లు కల్పించింది. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు, అర్జీదారులకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




**నరసాపురం, ఆగస్టు 3 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు చేరడంతో వశిష్టగోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. నదిలో నీటిమట్టం ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో నరసాపురంసఖినేటిపల్లి మధ్య పంటు (ఫెర్రీ) రాకపోకలను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. వరద ఉధృతిపై ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ అధికారులకు సూచించారు.
మత్స్యకారులు, నదిలో ప్రయాణించే వారు ఎట్టి పరిస్థితుల్లోనూ వేటకు వెళ్లకూడదని, గోదావరి ఒడ్డున నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అత్యవసర సేవలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.
పంటురాకపోకలునిలిచిపోవడంతోనరసాపురంసఖినేటిపల్లి మధ్య ప్రయాణించే వందలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముంపు ప్రాంతంలో మున్సిపాలిటీ సిబ్బంది కరెంటు మాటలు ఏర్పాటు చేసి నీటిని గోదావరిలోకి తోడుతున్నారు.గోదావరి ప్రవాహం సాధారణ స్థితికి చేరుకున్నతర్వాతేపంటు సేవలను పునరుద్ధరిస్తామని అధికారులు వెల్లడించారు.

# సోషల్ వెల్ఫేర్ పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేయాలి.







- గెస్ట్ ఫాకల్టీ లకు సకాలములో జీతాలు చెల్లించాలి, వారికి ఉద్యోగ భద్రతను కల్పించాలి . జోసఫ్ సుధీర్ బాబు
- కృష్ణ గుంటూరు జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సిహెచ్ జోసెఫ్ సుధీర్ బాబు

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 03**
సోమవారం నాడు కృష్ణ గుంటూరు ఉపాధ్యాయ శాసన మండలి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎస్ టి యు బలపరిచిన సి హెచ్ . జోసఫ్ సుధీర్ బాబు మాచర్ల మండలంలో నాగార్జున సాగర్ లోని పి టి జి, ఏపీ డబ్ల్యూ ఆర్ ఎస్ పాఠశాలల్లో పర్యటించారు.
ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా ఎన్నికైన వారు ప్రభుత్వాలకు అనుకూలం గా మారిపోయి సమస్యలను పరిష్కరించకుండా ఉంటున్నారు.
తన ఉద్యమ చరిత్ర పోరాటాలు చూసి నన్ను ఎన్నుకోవాలనిఉపాధ్యాయులగొంతుశాసనమండలి లో తన గళం తో వినిపిస్తాను అని చెప్పారు.
అలాగే పి ఆర్ సి కి అతి గతి లేదని వెంటనే పి ఆర్‌సిప్రకటించాలని ఈ లోపు ఐ ఆర్ ప్రకటించాలని కోరారు.
సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలనీ కోరారు.
గత 30 సంవత్సరాలనుండి ఉద్యమాలలో ఉపాధ్యాయ క్షత్రం లో ఉన్నానని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
ఎస్ టి యు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో వర్డన్ పోస్టులు మంజూరు చేయాలని, అన్ని రకాల పాఠశాలలను ఒకే గొడుగు కిందకు తీసుకొని రావాలని కోరారు .
ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంగాధర బాబు, జిల్లా కార్యదర్శి న.కృష్ణ, మండల అధ్యక్షులు బాలునాయక్ ప్రధాన కార్యదర్శి నాగరాజు,సీనియర్‌నాయకులుఅపర్ణ, రాత్యానాయక్, ఎక్స్ మాస్ జాన్, వెంకటరెడ్డి, శివప్రసాద్ రాజు, సిలార్ అహమ్మద్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# వీబీజి రామ్ జి పనుల్లో అక్రమాలు-వైస్ ఎంపీపీపై ఆరోపణలు.

## ఒకే కుటుంబంలో 3జాబ్ కార్డులు-ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామ కమిటీ అధ్యక్షుడు కునిశెట్టి సత్తిబాబు డిమాండ్.



**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.తేది జూలై 3**
అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం అడాకుల గ్రామంలో వీబీజి రామ్ జి (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) పనుల్లో వైస్ ఎంపీపీ అప్పన్న వెంకటరమణ అక్రమాలకు పాల్పడుతున్నారని గ్రామ కమిటీ అధ్యక్షుడు కునిశెట్టి సత్తిబాబు ఆరోపించారు.
ఈ మేరకు మండల అధికారులకు ఫిర్యాదు చేయగా ఏపీవో అప్పలరాజు, జేఈ వీర్రాజు, టీఏ సింహాచలం సమక్షంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో వైస్ ఎంపీపీ అప్పన్న వెంకటరమణ అధికారులను, గ్రామస్తులను బెదిరిస్తూ అభ్యంతరకరంగా మాట్లాడారని సత్తిబాబు ఆరోపించారు.ఒకే కుటుంబానికి చెందిన అప్పన్న వెంకటరమణ (జాబ్ కార్డు నెం. 10698), ఆయన భార్య రాజ్యలక్ష్మి (జాబ్ కార్డు నెం. 10084), కుమారుడు మహేష్ (జాబ్ కార్డు నెం. 10699) పేర్లపై మూడు వేర్వేరు జాబ్ కార్డులు తీసుకుని, పనులకు హాజరు కాకుండానే వంద రోజుల ఉపాధి పనులు చేసినట్లు నమోదు చేసి ప్రభుత్వ నిధులు పొందుతున్నారని ఆయన తెలిపారు.ముఖ్యంగా, హైదరాబాదులో చదువుకుంటున్న కుమారుడు మహేష్ పేరుతో కూడా మస్టర్లు నమోదు చేసి, వీడియో కాల్ ద్వారా ఫేషియల్ ఫోటో తీసి హాజరుగా చూపుతున్నట్లు ఆరోపించారు.
ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, నిజానిజాలు వెలికితీసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ కమిటీ అధ్యక్షుడు కునిశెట్టి సత్తిబాబు ఉన్నతాధికారులను కోరారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతం



జనసముద్రం న్యూస్ పుల్లలచెరువు.

పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానమని అంగన్వాడీ కార్యకర్త బేబీ రాణి అన్నారు.

మండల కేంద్రమైన పుల్లలచెరువులో ని అంగన్వాడి కేంద్రం కోడ్ నెంబర్ (141,10) లో అంగన్వాడి కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్త బేబీ రాణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు మెరుగైన పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని ఆమె అన్నారు. ప్రతి గర్భిణీ బిడ్డలు పుట్టిన వెంటనే తల్లిపాలు అందించడం వల్ల బిడ్డ సంపూర్ణ ఆరోగ్యం గా ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త బేబీ రాణి, ఏఎన్ఎం ఈశ్వరమ్మ, గర్భవతులు, బాలింతలు, పిల్లలు పాల్గొనారు

# శ్రీ కొండలమ్మకు రూ.32.18లక్షల ఆదాయం.



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు. 03.

మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలోని హుండీల్లో కానుకలను సోమవారం లెక్కించారు.

తెరిచి లెక్కించగా మొత్తం 69రోజులకు గాను నోట్లు ద్వారా రూ.29,09,271, చిల్లర ద్వారా రూ.3,09,042 వెరసి మొత్తము రూ.32,18,313 ఆదాయం వచ్చింది. ఈ లెక్కింపును మచిలీపట్నం దేవాదాయ తనిఖీదారు, సూపర్‌వైజర్ కె.శ్రీనివాసరరావు పర్యవేక్షించారు. దేవస్థాన చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు, సభ్యులు కళ్ళేపల్లి సుగుణ శేఖర్, పెన్నేరు వీర వెంకట నాగ లీలా శేఖర్, వడ్లమూడి రవీంద్ర, ముంగం ఆంజనేయులు, ఈఓ ఆకుల కొండలరావు, వడ్లమన్నాడు ఇండియన్ బ్యాంక్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు.





జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.03.

రాష్ట్ర భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సి.ఎల్ వెంకటరావు పల్లెల్లో పేద ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలను అందిస్తున్నారు. జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన 592మందికి గుడ్లవల్లేరు వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేశారు. గ్యాస్ట్రోఎంట్రాలజీ ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న రోగులకు డాక్టర్ సి ఎల్ వెంకటరావు, నేత్ర సమస్యలకు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్లు హనుమకొండ దుర్గ భవాని, కణితి శశిరేఖ, గుండె, ఊపిరితిత్తుల సమస్యలకు విజయవాడ కామినేని హాస్పిటల్ వైద్య బందం తమ వైద్య సేవలను రోగులకు అందించారు. అనంతరం అవసరమైన రోగులకు డాక్టర్ సి ఎల్ వెంకటరావు చేతుల మీదుగా ఉచిత మందులను పంపిణీ చేశారు.

# ఎమ్మెల్యే అంజిబాబు ను కలిసిన అడిషనల్ ఎస్పీ విశ్వనాథం



భీమవరం ఆగష్టు 3 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలు ఎనలేనివని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. నూతన అడిషనల్ ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన డి విశ్వనాథం సోమవారం ఎమ్మెల్యే అంజిబాబు ను మర్యాద పూర్వకంగా కలిశారు. వీరితోపాటు ఏఅర్ డీఎస్పీ ఎం సత్యనారాయణ రావు, ఎఆర్ ఆర్ఐ వరప్రసాద్ లు ఉన్నారు.

# శ్రీ వేంకటేశ్వరుని సన్నిధికి భక్తుల తాకిడి









జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.03.

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు బారులు తీరారు.

భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్ధ ప్రసాదాల్ని స్వీకరించారు. వేలాదిమందిభక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. ఎండల్లో భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా వేడిమి నుంచి కాపాడేందుకు క్యూలైనుల్లో అడుగడుగునా తాగునీరు, చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు.

# శ్రీ కొండలమ్మ ఆలయాభివద్ధికి చైర్మన్ మోహన్ ఎనలేని సేవలు.

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.03.

మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ ఆలయాభివద్ధికి ఆ దేవస్థాన చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు(మోహన్) ఎనలేని సేవలను అందిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొడాలి రామరాజు కొనియాడారు. కొండలమ్మ దేవస్థాన కార్యాలయంలో సోమవారం చైర్మన్ మోహన్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన్ను రామరాజు దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం బర్త్‌డే కేక్‌ను చైర్మన్ మోహన్ కట్ చేశారు. అనతి కాలంలోనే కొండలమ్మ అమ్మవారి దేవస్థానాన్ని అభివద్ధి చేయటంలో చైర్మన్ మోహన్ ముఖ్య భూమిక పోషించారని రామరాజు కొనియాడారు.



అమ్మవారి షాపింగ్ కాంప్లెక్స్ మోడరైజేషన్, అమ్మవారి గర్భగుడి పక్కనున్న దుకాణాలను దాతల సహకారంతో ఆధునికీకరణ, రూ.కోటి నిధులతో కాలక్షేమ మండప నిర్మాణ పనులను శరవేగంగా నిర్మిస్తున్న ఘనత మోహన్‌కే దక్కుతుందన్నారు. దేవస్థాన ఈఓ ఆకుల కొండలరావు, తెలుగుదేశం పార్టీ గుడివాడ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గోవాడ శివ,



దేవస్థాన ధర్మకర్తలు పెన్నేరు వీర వెంకట నాగ లీలా శేఖర్, సభ్యులు కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్ర బాబు, ముంగం ఆంజనేయులు, నూతలపాటి లక్ష్మి పావని, తూము రాజ్యలక్ష్మి, మన్నెం వీర నాగేంద్రరావు, గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ చైర్మన్ కల్యాణపు నవాబు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతకు నిదర్శనంగా చెత్త నుండి సంపద కేంద్రం

## పరిశుభ్రతలో ఆదర్శంగా నిలిచిన ముత్యాలపల్లి చింతరేవు కేంద్రం









మొగల్తూరు ఆగస్టు 3 జనసముద్రం ప్రతినిధి దనుంజయ్

మొగల్తూరు మండలం ముత్యాలపల్లి చింతరేవులోని చెత్త నుండి సంపద కేంద్రం పరిశుభ్రతకు నిదర్శనంగా నిలుస్తోంది.

పంచాయతీ సెక్రెటరీ ఎమ్ సత్యనారాయణ కార్మికులతో గ్రామంలో సేకరించిన చెత్తను శాస్త్రీయ పద్ధతిలో వేరు చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో కేంద్రం సిబ్బంది కృషి చేస్తున్నారు. కేంద్రం ఆవరణను పచ్చదనంతో అందంగా తీర్చిదిద్దడంతో పాటు, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో ఈ కేంద్రం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

స్వచ్ఛ గ్రామ నిర్మాణంలో భాగంగా చెత్తను సంపదగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిర్వహణను మెరుగుపరుస్తున్నారు. గ్రామస్థులు కూడా తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించి కేంద్రం నిర్వహణకు సహకరించాలని అధికారులు సూచించారు. స్వచ్ఛతే ఆరోగ్యానికి తొలి మెట్టు అనే సందేశాన్ని ఈ చెత్త నుండి సంపద కేంద్రం ఆచరణలో చూపిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. రెండు రోజుల క్రితం వివిధ పత్రికల్లో వెలువడిన పేకాట స్థావరంగా మారిన చెత్త నుండి సంపద కేంద్రం అనే కథనానికి పంచాయతీ సెక్రెటరీ స్పందిస్తూ మాటలతో కాకుండా చేతలతో కేంద్రాన్ని పచ్చదనం ఉట్టిపడేలా తీర్చిదిద్దారు. ఈ స్పందన పై గ్రామస్తులు హర్షతి రేఖాలు వ్యక్తం చేస్తున్నారు.

# గోపాలపురం ప్రగతి ప్రదాత ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు..

## రెండేళ్లలో రూ. 897 కోట్లతో అపూర్వ అభివృద్ధి.



గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 3 ద్వారకాతిరుమల ప్రతినిధి.

గోపాలపురం నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాల పాలనలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అపూర్వమైన ప్రగతి సాధించినట్లు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సోమవారం వెల్లడించారు. నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా పార్టీలకతీతంగా ముందుకు వెళ్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు నియోజకవర్గంలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ఒక ప్రకటన ద్వారా ప్రజల ముందుంచారు.

**మౌలిక వసతులు, రోడ్ల నిర్మాణానికి పెద్దపీట.**

గతంలో పూర్తిగా అధ్వాన్నంగా మారిన రోడ్లను మెరుగుపరుస్తూ, కేవలం రెండు సంవత్సరాల కాలంలోనే రికార్డు స్థాయిలో 255 కిలోమీటర్ల మేర నూతన రోడ్లను నిర్మించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలవుతున్నప్పటికీ సరైన రోడ్డు సౌకర్యం లేని మారుమూల గ్రామాలకు సైతం ఇంటర్ కనెక్టివిటీ కల్పిస్తూ కొత్త రోడ్లు వేయించామని పేర్కొన్నారు. అలాగే, నియోజకవర్గ వ్యాప్తంగా నీటి పారుదల మరియు మురుగునీటి పారుదల నిమిత్తం 28 కిలోమీటర్ల మేర డ్రైనేజీ నిర్మాణాలను పూర్తి చేసినట్లు తెలిపారు.

**పేద ప్రజలే లక్ష్యంగా సంక్షేమ పథకాలు,**

నియోజకవర్గంలో 'అన్నదాత సుఖీభవ', 'తల్లికి వందనం' మరియు పింఛన్ల పంపిణీ వంటి ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలను దాదాపు 1,20,000 మంది అర్హులు అందుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధికంగా సంక్షేమం మరియు అభివృద్ధిని సాధిస్తున్న నియోజకవర్గాలలో గోపాలపురం అగ్రస్థానంలో నిలుస్తోందని చెప్పారు.

వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ.. ఆరోగ్యశ్రీ సరిపోని క్లిష్టతరమైన సందర్భాలలో నియోజకవర్గ ప్రత్యేక నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా అదనంగా రూ. 13 కోట్లకు పైగాఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఇందులో అత్యవసర ఎమర్జెన్సీ ఆపరేషన్ల కోసం రూ. 4 కోట్లు తక్షణమే మంజూరు చేసి, రాజకీయాలకు అతీతంగా కష్టంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచామని భరోసానిచ్చారు.

**సీఎస్సార్ నిధులతో ప్రత్యేక ప్రాజెక్టులు.**

పట్టణ ప్రాంతాలకే పరిమితమైన అన్న క్యాంటీన్‌ను గోపాలపురానికి తీసుకువచ్చి పేదలకు నాణ్యమైన భోజనాన్ని అందుబాటులోకి తెచ్చామని ఎమ్మెల్యే తెలిపారు. అంతేకాకుండా, సీఎస్సార్ నిధుల ద్వారా దేవరపల్లిలో నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, గోపాలపురంలో ఆధునిక వసతులతో బస్ కాంప్లెక్స్ మరియు స్థానిక చెరువుల సుందరీకరణ పనులు అత్యంత వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో అభివృద్ధి పనుల నిమిత్తం రూ. 255 కోట్లు, సంక్షేమ పథకాల కోసం రూ. 642 కోట్లు చొప్పున మొత్తం రూ. 897 కోట్లు వెచ్చించి ప్రగతి పథంలో నడిపిస్తున్నట్లు స్పష్టం చేశారు.

'కోకో సిటీ'తో 5,000 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు.

గోపాలపురాన్ని పారిశ్రామికంగా ముందంజలో ఉంచేందుకు మరియు యువతకు స్థానికంగానే ఉపాధి కల్పించేందుకు ప్రతిష్టాత్మకమైన 'కోకో సిటీ ఏర్పాటుకు సర్వం సిద్ధమవుతున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాబోయే రోజుల్లో 250 ఎకరాల విస్తీర్ణంలో భారీ పరిశ్రమలు, చాక్లెట్ తయారీ యూనిట్లు గోపాలపురానికి రానున్నాయని తెలిపారు. దీని ద్వారా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా సుమారు 5,000 మంది స్థానిక యువతకు శాశ్వత ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

అందరి సహకారంతోనే గోపాలపురం అభివృద్ధి.

"గోపాలపురం నియోజకవర్గం అభివృద్ధి మన అందరి బాధ్యత. రాజకీయ విమర్శలను పూర్తిగా పక్కనపెట్టి, పార్టీలకతీతంగా మనమందరం సైనికులా పనిచేస్తూ గోపాలపురాన్ని పేదరికం లేని అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుదాం అని ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు

# కాకాని జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

- కాకాని గ్రంథాలయానికి కుర్చీల విరాళం
- వారసత్వ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

03-08-2026: జనసముద్రం న్యూస్ విజయవాడ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా

విజయవాడ, ఆగస్టు 3 : స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి, 'జై ఆంధ్ర' ఉద్యమ నాయకుడు కాకాని వెంకటరత్నం జయంతి, కాకాని తరుణ్ కుమార్ జన్మదినం సందర్భంగా సోమవారం స్థానిక బెంజ్ సర్కిల్‌లోని కాకాని వెంకటరత్నం విగ్రహం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలతో పాటు కాకాని వారసత్వ పరిరక్షణకు సంబంధించిన పలు డిమాండ్లను ప్రభుత్వానికి వినిపించారు. ఈ కార్యక్రమానికి 20 సూత్రాల పథకం చైర్మన్ లంకా దినకర్ ముఖ్య అతిథిగా, ఆంధ్ర క్రికెట్ అకాడమీ డైరెక్టర్ కళ్యాణ్ కృష్ణ దొడ్డపనేని గౌరవ అతిథిగా హాజరయ్యారు. కాకాని వెంకటరత్నం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వీధి వ్యాపారి లక్ష్మమ్మకు స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారు చేసిన పండ్లరసం విక్రయ బండిని అందజేశారు. అలాగే 100 మందికి పైగా పేదలు, ఆటో డ్రైవర్లకు పండ్ల పంపిణీ నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన 'కాకాని ఆశయ సాధన సమితి' అధ్యక్షుడు, ఏపీ హైకోర్టు న్యాయవాది,



బీజేపీ విజయవాడ తూర్పు నియోజకవర్గ నాయకుడు, అమరావతి బోటింగ్ క్లబ్ చైర్మన్, ఏపీ రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కాకాని తరుణ్ కుమార్ మాట్లాడుతూ, కాకాని వెంకటరత్నం ఆశయాలను నేటి తరానికి పరిచయం చేయాల్సిన అవసరంఉందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజానాయకుడిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కాకాని తరుణ్, ఎన్.జి. రంగా ట్రస్ట్ చైర్మన్ గోగినేని ధనశేఖర్, కృష్ణా జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సంఘం ప్రధాన కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు జస్తి సతీష్, గుమ్మడి రామకృష్ణ తదితరులతో కలిసి లంకా దినకర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రతి ఏడాది ఆగస్టు 3న కాకాని వెంకటరత్నం జయంతిని అధికారిక రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించడం, బెంజ్ సర్కిల్ పేరును "కాకాని సర్కిల్"గా మార్చడం, అమరావతిలో కాకాని వెంకటరత్నం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్య అతిథి లంకా దినకర్ మాట్లాడుతూ, 'ఆంధ్రప్రదేశ్ ఐరన్ మ్యాన్', 'ఏపీకురియన్'గాపేరుగాంచిన కాకాని వెంకటరత్నం సేవలు రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయ అన్నారు. ఆయన వారసత్వాన్ని భావితరాలకు చేరవేస్తున్న డాక్టర్ కాకాని తరుణ్ కుమార్ సేవలను అభినందించారు.

**కాకాని గ్రంథాలయానికి కుర్చీల విరాళం :**

జయంతి కార్యక్రమాల్లో భాగంగా కాకాని గ్రంథాలయానికి కుర్చీలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా మాజీ జెడ్పీటీసీ చైర్మన్ పాతూరి నాగభూషణం, ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎం.ఎస్. బేగ్, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పనతల సురేష్, గ్రంథాలయ కార్యదర్శి రామాదేవి పాల్గొన్నారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు, కాకానిఅభిమానులుకార్యక్రమంలో పాల్గొని కాకాని వెంకటరత్నంకు నివాళులర్పించారు. అలాగే సమాజానికి డాక్టర్ కాకాని తరుణ్ అందిస్తున్న సేవలను అభినందించారు.

# జనసముద్రం న్యూస్ విలేఖరులు కావలెను

http://www.janasamudram.com

జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

సంప్రదించండి..

9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram